నేటి దినపత్రిక
ఉత్తరాంధ్ర సూర్య
మంగళవారం 20-2-2024
పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



నేటి నుంచి
'మిలాన్' మెరుపులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: భారత నౌకాదళ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ విన్యాసాలకు వేదికగా నిలిచేందుకు విశాఖ మహానగరం సిద్ధమైంది. 2022లో ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ, మిలాన్-2022ని వరుసగా నిర్వహించి ప్రపంచ దేశాలకు సత్తాచాటిన విశాఖ మహా నగరం... తాజాగా ప్రతిష్టాత్మక మిలాన్-2024 విన్యాసాలకు ఆతిథ్యం ఇవ్వనుంది. సోమవారం నుంచి ఈ నెల 27వ తేదీ వరకు జరిగే మిలాన్ విన్యాసాల్లో 50కి పైగా దేశాలు మిగతా 2లో

రేపు సీఎం జగన్ రాక

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్ : సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం విశాఖకు రానున్నారు. ఈ మేరకు ఆయన విశాఖపట్నం జిల్లా పర్యటన ఖరారైంది. చిన ముషిడివాడలోని శ్రీ శారదా పీఠంలో రాజశ్యామల అమ్మవారిని దర్శించుకోనున్నారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి విశాఖ విమా నాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో చినముషిడివాడ చేరుకుం టారు. శ్రీ శారదా పీఠంలో రాజశ్యామల అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మధ్యాహ్నం తాడేపల్లి చేరుకుంటారు.

లోకం మాదవికి శోకమేనా..?

తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి కర్రోతేనా..?

-జన బలం లేని మాధవి..?

-సామాజిక సమీకరణాలు

మాదవికి శాపంగా మారాయా..?

గొర్లె సూరిబాబు.

విజయనగరం బ్యూరో ఫిబ్రవరి 17(మేజర్ న్యూస్): విజయనగరం జిల్లా నెల్లిమర్ల జనసేన నియోజకవర్గ ఇంచార్జి లోకం మాదవికి శోకం తప్పేటట్లు కనిపించడం లేదు. తెలుగుదేశం పార్టీ జనసేన పొత్తులో భాగంగా విజయనగరం జిల్లాలో జనసేన ఒక ఎమ్మెల్యే టిక్కెట్టు కేటాయిస్తారనే ప్రచారం జరిగింది.లోకం మాదవికి ధనబలం తప్ప జన బలం లేదని తెలుస్తోంది. లోకం మాదవికి సామాజిక సమీకరణాలు శాపంగా మారాయని చెబుతున్నారు.లోకేష్ యువగలం ముగింపు యాత్ర విజయవంతం కావడంతో చంద్రబాబు మదిలో నెల్లిమర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మిగతా 2లో

వైసీపీ నుంచి జనసేనలోకి..!

పార్టీ కండువా వేసిన పవన్ కళ్యాణ్

విశాఖపట్నం,ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్ : వైసీపీ నుంచి జనసేన పార్టీ తీర్థం పలువురు పుచ్చుకున్నారు. నగరంలోని ఓ హోటల్లో సోమవారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేతుల మీదగా జనసేన విశాఖ నగర అధ్యక్షులు ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మిగతా 2లో

10 కోట్ల మందికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు

- బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణు కుమార్ రాజు

విశాఖపట్నం,ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్ : బీజేపీ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. విష్ణుకుమార్ రాజు చేతుల మీదుగా ప్రధానమంత్రి ఉజ్వ ల్ యోజన పథకం కింద మంజూరైన 75 మందికి గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు మిగతా 2లో

ఎంవీఆర్ ఆహార యోజన

ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం -ఏడు రోజులు ఏడు ప్రాంతాల్లో

-వేడుకగా ఎంవీఆర్ ఆహార యోజన కార్యక్రమం ప్రారంభం

-నిరుపేదల ఆకలి తీర్చడమే లక్ష్యం : ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు

అనకాపల్లి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్: పేదవాడికి కడుపు నిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో ప్రముఖ పారిశ్రామిక వేత్త ముత్యాల వెంకటేశ్వరరావు సొంత నిధులతో ఎంవిఆర్ ఆహార యోజన కార్యక్రమాన్ని వేడుకగా సోమవారం రైల్వే స్టేషన్ సమీపంలోని భీముని గుమ్మం వద్ద లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా భీముని గుమ్మం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక అభిమానుల నడుమ పేదవాడి ఆకలి తీర్చే "ఎం.వి.ఆర్ మిగతా 2లో

గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు

మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్

పోలాకి, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్ : అభివృద్ధి సంక్షేమం పై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టి సారిస్తున్నారని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. సోమవారం పోలాకి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జి నరసన్నపేట నియోజకవర్గం ధర్మాన కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ముందుగా తలసముద్రం గ్రామంలో 25.40 లక్షలతో నిర్మాణం చేపట్టిన గ్రామ సచివాలయం 20. 81 లక్షలతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ సెంటర్ , అలాగే 24 లక్షలతో జలజీవన్ మిషన్ లో భాగంగా ఇంటింటికి కొళాయిలు మిగతా 2లో

6 లో

ఆకర్షణీయం విశాఖ మ్యూజియం

సంత గోల..!

జకీయ రంగుతో ఉధృతమైన ఆందోళన

కార్పోరేటర్ తమ పొట్ట కొడుతున్నాడన్న వ్యాపారస్తులు

లేదు కొత్త మార్కెట్టులో చోటు కల్పిస్తామన్న కార్పోరేటర్

చీకట్లో ఆందోళన చేపట్టిన వ్యాపారులు

విశాఖపట్నం,ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్ : మద్దిలపాలెం పిఠాపురం కాలనీలో సంత గోల ఆ ప్రాంత వాసులను ఇబ్బందులకు గురి చేస్తోంది. నిత్యం రోడ్డుపై వందలాది దుకాణాలతో కళకళలాడే ఈ మార్కెట్టును తొలగించాలని స్తానిక కార్పోరేటర్ పీతల మూర్తి యాదవ్ జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో వారు ప్రత్యామ్నాయ స్థలం చూసి అక్కడికి వ్యాపారులను తరలించే యత్నం చేస్తున్నారు. ఇదిలా ఉంటే తమ వ్యాపారాలను దెబ్బ తీసేందుకే కార్పోరేటర్ మూర్తి యాదవ్ కుట్ర చేస్తున్నాడని అక్కడి వ్యాపారులు సోమవారం రాత్రి మెరుపు ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి మూర్తి యాదవ్‌కు వ్యతిరేకంగా నినాదాలందుకున్నారు. చిరు వ్యాపారుల పొట్ట కొట్టేందుకే మూర్తి యాదవ్ ప్రత్యేక మార్కెట్టు అంటూ బిల్డప్ ఇస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. మద్దిలపాలెం కళాభారతి రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారాలు పెట్టుకుని బతుకుతున్న కుటుంబాలకు కుటుంబాలకు అన్యాయం చేస్తున్నారని చిరు వ్యాపారాలు ఎంతో దుఃఖంతో ధర్నాలు చేస్తున్నారు. ఈ సమస్య పైన ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని చిరు వ్యాపారాలకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు దీనిపైన తక్షణమే జిఎంసి కమిషనర్ అదే విధంగా సచివాలయం సిబ్బంది అందరూ ఉన్నత స్థాయి సర్వే నిర్వహించి చిరు వ్యాపార మిగతా 2లో

ఎన్నికలపై పూర్తిస్థాయి

అవగాహన అవసరం

ఏశిక్షణ కార్యక్రమంలో స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని, ఇందుకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు.లోక్ సభ పరిధిలోని శాసనసభ నియోజక వర్గ ఏ.ఆర్.ఒ.ల రెండవ విడత శిక్షణ కార్యక్రమం సోమవారం ఉదయం ఏయూ కెమికల్ ఇంజినీరింగ్ బ్లాక్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిందిఈ మిగతా 2లో

సంక్షేమానికి చంద్రబాబు..

అరాచకాలకు జగన్

జగన్ నిరంకుశపాలనను తిప్పి కొట్టాలి

కురుపాం నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ జగదీశ్వరి పిలుపు

పార్వతీపురం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమము అభివృద్ధి జరిగితే సీఎం జగన్ రెడ్డి పాలనలో నిరంకుశ, రాజకీయ కక్ష సాధింపు చర్యలు నెలకొన్నాయని రాష్ట్ర ప్రజలంతా జగన్ పాలనలో విసిగి వ్యాసారాలని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ తోయిక జగదీశ్వరి అన్నారు. ముఖ్యంగా గిరిజన వర్గాలకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలకు జగన్ పాలనలో ఉద్ధరించింది ఏమీ లేవని ప్రచార ఆర్భాటాలు ప్రకటన ఖర్చులు తప్ప ఆయా వర్గాల అభివృద్ధికి సంక్షేమానికి చెప్పినదానికి చేసిన దానికి పొంతన లేదని ఆరోపించారు. సోమవారం ఉదయం ఆమె నివాస మందు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల పైన ప్రస్తుత పాలన పైన ఘాటుగా విమర్శించారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో వైకాపా పాలనలో పదేళ్లు గడుస్తున్నప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అభివృద్ధికి నోచుకోలేదని మరింత ముఖ్యంగా ఏనుగుల తరలింపు ఉన్న పాడే లాభేసు వంతెనల పూర్తి ఇలా చెప్పుకుంటూ

పేదవాడి చైతన్య రథం సైకిల్

అనకాపల్లి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్: రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలన చేస్తున్నాడు, నాలుగు సంవత్సరాల పది నెలలు కాలంపాటు జగన్ రాష్ట్రంలోని ప్రజలతో ఫుట్ బాల్ ఆడుకున్నాడు జగన్ తో ఫుట్ బాల్ ఆడుకునే రోజులు ముందున్నాయి. రెండు నెలల్లో తెలుగుదేశం – జనసేన ప్రభుత్వం రాబోతుందని టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. అనకాపల్లి జిల్లా అనకాపల్లి నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన శంఖారావం కార్యకర్తలను అట్టహాసంగా సాగింది. నారా లోకేష్ కి టీడీపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నారా లోకేష్ కి ఘనస్వాగతం పలికారు. మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన శంఖారావం బహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పోరాటాల, పౌరుషాల పురిటిగడ్డ అని, సింహాద్రి అప్పన్న కొలువై ఉన్న పుణ్య భూమి విశాఖ అని నేడు గంజాయి క్యాపిటల్ గా జగన్ రెడ్డి మార్చారు అన్నారు. వైసీపీ ఎంపి తన భార్య, కొడుకు కిడ్నాప్ అయ్యారని, ఎమ్ఆర్ఓ కిరాతకంగా చంపేశారని లా అండ్ ఆర్డర్ సక్రమంగా అమలు కావడంలేదన్నారు. సైకిల్ విలువ ముఖ్య మంత్రికి తెలియదని పేదవాడి చైతన్య రథం సైకిల్ అని, గాజు గ్లాసులోనే టీ తాగుతామని, రెక్కలు విరిగిన ఫ్యాన్ చెత్త బుట్టలో వేసేందుకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నవరత్నాలతో ప్రజలను మోసం చేసారని అవి నవ రత్నాలు కాదని నవ మోసాలు అని అన్నారు. సంపూర్ణ మద్యపానం నిషేధం అని బూమ్ బూమ్ షాపులు తెరిచారని, ఆరోగ్యశ్రీ వెయ్యి రూపాయలు దాటిన జబ్బును నయం చేస్తాను అని ఆరోగ్యశ్రీ అనే పేరును అనారోగ్యశ్రీగా మార్చారని, అమ్మ ఒడి ఎంతమంది బిడ్డలు ఉంటే అందరికీ వేస్తాను అని చెప్పి ఏకోసానా జరిగిన దాఖలాలు లేవని, పేదలకు 30 లక్షలు ఇల్లు కడతాను అని, 45 సంవత్సరాలు దాటిన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు పెన్షన్ ఇస్తాను అని చెప్పి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలను జగన్ మోహన్ రెడ్డి మోసం చేశాడని, ఆటో డ్రైవర్ల దగ్గర పోలీసులు చేత పట్టుకొని 20వేల రూపాయలు చలానాలు వేసి ఆటో డ్రైవర్ల పొట్టకొట్టాడని, ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తాను అని హాల్ టికెట్ మార్క్ లిస్ట్ కావాలంటే మీ సొంత డబ్బులు కట్టాల్సిందే అని ప్రవేట్ విద్యాసంస్థలు ఫీజులు వసూలు చేయడం దుర్మార్గమని, రెండు నెలలు ఓపిక పడితే టిడిపి జనసేన ప్రభుత్వం వస్తుందని, మీ ఫీజులు మేమే చెల్లిస్తామని నారా లోకేష్ విద్యార్థులకు భరోసా ఇచ్చారు. సొంత తల్లిని చెల్లిని మెడబెట్టి బయటకు గెంటేసాడు వాడిని ఎలా నమ్మొచ్చు అని, రెండు నెలలు ఓపిక పడితే షర్టు మడత పెట్టడం కాదు నీ కుర్చీని మడత పెట్టేస్తారని, రాష్ట్రంలో అరాచక పాలన ఐదు కోట్ల మంది జనం చూస్తున్నారని, టిడిపి జనసేన ప్రభుత్వం వస్తే వైసిపి సంక్షేమ పథకాలు కట్ చేస్తారు అని వాలంటీర్లతో చెప్పిస్తున్న ముఖ్య మంత్రికి పథకాలు ప్రవేశపెట్టిందే దివంగత నేత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, తరువాత చంద్రబాబు నాయుడు అని తెలియదా అని నారా లోకేష్ ఎద్దేవా చేశారు. అలాగే టిడిపి జనసేన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 20 లక్షల ఉద్యోగాలు, ఉద్యోగం వచ్చేవరకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. స్కూల్స్ కి వెళ్లే ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఎకౌంట్లో ప్రతి సంవత్సరం 15000 రూపాయలు వేస్తాం ఒక్కరు ఉంటే ఒక్కరికి, ముగ్గురు ఉంటే ముగ్గురికి, ప్రతి రైతుకి అండగా ప్రతి ఏటా రైతుకి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రతి ఒక్క ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, 18 నుండి 50 సంవత్సరాల మహిళలకు ప్రతినెల 1500 రూపాయలు ఇస్తామని, మహిళలకు ఆర్టీసీ ప్రయాణం ఉచితం అని వారాల జల్లు కురిపించారు. ఈ వైసీపీ ప్రభుత్వం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని, హైదరాబాదులో కొన్ని పేపర్లలో ఉక్కు ఫ్యాక్టరీ భూములను అమ్మేస్తామని ప్రకటన ఇచ్చారని, అవి ప్రభుత్వ భూములు ఎవరు కొనవద్దు, టిడిపి జనసేన ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ అవ్వకుండా ఆపుతామని అన్నారు. అనకాపల్లి టిడిపి కంచుకోట అని అన్నారు. అనకాపల్లి బెల్లం చాలా ఫేమస్ కానీ బెల్లం ఎగుమతులు దిగుమతులు పూర్తిగా తగ్గిపోయాయని, టిడిపి ప్రభుత్వంలో పీలా గోవింద సత్యనారాయణ వెయ్యి కోట్లు ఖర్చుపెట్టి నియోజకవర్గం అభివృద్ధి చేశారని, అలాగే నేను గ్రామీణ అభివృద్ధి శాఖలో పనిచేసేటప్పుడు 2020 కోట్లుతో ఇంటింటికి కొళాయిలు, సిసి రోడ్లు, కళ్యాణ మండపాలు, వివిధ రకాలైనటువంటి అభివృద్ధి పనులు టీడీపి హయాంలో ప్రారంభించామన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ అభివృద్ధి పనులన్నీ నిలిపివేసిందని, ఆంధ్ర రాష్ట్ర పరువు తీసినందుకు మంత్రి అమర్నాథ్ కి కోడుగుడ్డు ని బహుమతిగా అందజేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, బుద్ధ నాగ జగదీష్, పరుచూరి భాస్కరరావు, పంచకర్ల రమేష్ బాబు, దాడి రత్నాకర్, కాయల మురళీధర్, ప్రగడ నాగేశ్వర రావు, మాధంశెట్టి నీ, కోట్ని బాలాజీ, టీడీపీ జిల్లా నాయకులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

లోకం మాదవికి శోకమేనా..?

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు ఉన్నారనే ప్రచారం జరుగుతోంది.లోకేష్ యువగలం ముగింపు సభ నెల్లిమర్ల నియోజకవర్గం లో పెట్టడం కూడా తెలుగు దేశం పార్టీ విజయానికి సంకే తంగా పెట్టారనే ప్రచారం జరుగుతోంది. అంతే కాకుండా అంతర్జాతీయ ఏయిర్ పోర్టు ఉన్న ప్రాంతం నెల్లిమర్ల నియోజకవర్గం కావడంతో తెలుగు దేశం పార్టీ ఇతర పార్టీలకు ఎమ్మెల్యే టిక్కెట్ ను కేటాయించదనే ప్రచారం జరుగుతోంది.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా విజయనగరం జిల్లాలో జనసేన కు ఎమ్మెల్యే టిక్కెట్ల విషయం లో అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రచారం జరుగుతోంది. విజయనగరం జిల్లాలో జనసేన పార్టీ నా మామాత్రంగా ఉంది. గత 2019ఎన్నికల్లో జనసేన తో పాటు సీ. పి.ఎం, సీ. పి. ఐ, బి. ఎస్. పి.పార్టీల పొత్తులో భాగంగా నెల్లిమర్ల ఎమ్మెల్యే గా పోటీ చేసిన లోకం మాదవి కి సూమారు 7వేల పై చిలుకు ఓట్లు వచ్చాయి. ఆ ఎన్నికల్లో లోకం మాదవి భారీగానే డబ్బులు ఖర్చు చేసినట్లు ప్రచారం జరిగింది. అదే విజయనగరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే గా పోటీ చేసిన పాలవలస యశస్వి ని కి 7వేలు పై చిలుకు ఓట్లు వచ్చాయి. సామాజిక బలం లేని వ్యక్తులను ఎమ్మెల్యే గా పోటీ చేయిస్తే ప్రత్యర్థి పార్టీలకు అవకాశం ఇచ్చినట్లే అవుతుందని తెలుగు దేశం పార్టీ ఆలోచన చేస్తునట్లు సమాచారం. నెల్లిమర్ల నియోజకవర్గం లో జనసేన పార్టీ నామమాత్రంగానే ఉంది. నెల్లిమర్ల నియోజకవర్గం లో తూర్పు కాపులు సామాజిక వర్గం అధికంగా ఉన్నారు. అటువంటి నియోజకవర్గం లో బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన మహిళకు టిక్కెట్ కేటాయిస్తే తూర్పు కాపులతో పాటు మిగతా బీసీలంతా లోకం మాదవికి వ్యతిరేకంగా పని చేసే అవకాశాలు ఉన్నాయి.నెల్లిమర్ల నియోజకవర్గంలో కాపులకు కాకుండా మరేతర వ్యక్తులకు టిక్కెట్ కేటాయించిన డిపాజిట్లు కూడా దక్కే అవకాశాలు కూడా లేవని కాపు నేతలు అంటున్నారు.ఈ తరుణంలో జనసేన పార్టీ నుంచి టిక్కెట్ ఆశిస్తున్న లోకం మాదవికి టిక్కెట్ వస్తే కనీసం పోటీ కూడా ఇవ్వరని రాజకీయ విశ్లేషణకులు అంటున్నారు. రానున్న రోజుల్లో తెలుగు దేశం పార్టీ నుంచి నెల్లిమర్ల ఎమ్మెల్యే గా పోటీ చేస్తారా లేక పొత్తు లో భాగంగా జనసేన కు కేటాయిస్తారా..? ఒకవేళ జనసేన కు కేటాయిస్తే లోకం మాదవి కి టిక్కెట్ ఇస్తారా లేక కాపు కులానికి చెందిన వ్యక్తులకు కేటాయిస్తారాఅనేది చూడాలంటే కొద్దీ రోజులు ఆగాల్సిందే మరీ..!

వైసీపీ నుంచి జనసేనలోకి..!

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో పార్టీలో అధిక సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ప్రస్తుత శ్రీ కనకమాలక్ష్మి బోర్డ్ మెంబర్ మాజీ కార్పొరేటర్ బుద్దల అనురాధ, మాజీ కార్పొరేటర్ గుల్లిపల్లి ఆనందరావు, మాజీ కౌన్సిలర్ సాలూరు నియోజకవర్గం గుమ్మ నాగార్జున , వైఎస్ఆర్సిపి తూర్పు సీనియర్ నాయకులు బొబ్బిలి రవికుమార్, వైసీపీ విశాఖ నగర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కర్రి ప్రసాద్, ఆల్ ఇండియా బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోసూరు శ్రీనివాసరావు, వైసీపీ ఎనిమిదవ వార్డు మాజీ అధ్యక్షులు సుంకర హరిబాబు, 26వ వార్డు మాజీ వైసీపీ అధ్యక్షులు పొట్నూరు సత్యనారాయణ, వైసీపీ విశాఖ నగర జాయింట్ సెక్రెటరీ కండిపిల్లి శ్రీధర్, భీమిలి నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ సీరపు వంశీ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త పిల్ల బాబ్జి తదితరులంతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ త్వరలో విశాఖలో మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారంతా పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేస్తామని వెల్లడించారు.

ఎంవీఆర్ ఆహార యోజన

(మొదటి పేజీ తరువాయి)

ఆహార యోజన" కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మానవ సేవ కంటే మాధవ సేవ వెయ్యి రెట్లు పుణ్యమని, పేదవాడి ఆకలి తీర్చటం, లేని వాడి కడుపు నింపడం, ఇదే నిజమైన మాధవ సేవ అని అన్నారు. ప్రతి ఒక్కరికీ కడుపు నిండా అన్నం దొరకాలని నిత్యం ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ రోజు లాంఛనంగా ప్రారంభించి నందున 200 వందల మంది నుంచి 300 మందికి సరిపోయేలా సిద్ధం చేశామని, త్వరలో దీనికి ప్రత్యేకంగా ఒక వాహనం కేటాయించి దాని ద్వారా పట్టణంలోని ఏడు ప్రాంతాల్లో ఏడు రోజులు నిర్వహించే విధంగా రూపకల్పన చేస్తున్నామని అన్నారు. మొదటి రోజులో భాగంగా రైల్వే స్టేషన్ సమీపంలో టెంట్ వేసి పేదవారి ఆకలి తీర్చే ప్రయత్నం చేసామని అన్నారు. అలాగే మంగళవారం నాలుగు రోడ్లు జంక్షన్, బుధవారం ఆర్టీసీ కాంప్లెక్స్, గురువారం తుమ్మపాల జంక్షన్, శుక్రవారం కొత్తూరు కాలేజ్ జంక్షన్, ఆదివారం బైపాస్ జంక్షన్ అలా నిర్వహించనున్నామని అన్నారు. ఆకలితో జీవిస్తున్న నిరుపేదలకు ప్రతి రోజూ ఒక్క పూట అయినా రుచికరమైన భోజనం అందివ్వడం మా ఒక్క రూపాయి కి భోజనం ప్రధాన లక్ష్యమని వివరించారు. మనసున్న మారాజు ఎంవిఆర్ ఒక్క రూపాయి కే మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని అనకాపల్లిలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,ఈ కార్యక్రమం లో ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు, ఎంవిఆర్ సంజు టీం సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చెయ్యడం జరిగింది

ప్రభుత్వ కృష్ణా కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ విద్యార్థులకు సిప ఎస్ప అవగాహన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. (విశాఖపట్నం మేజర్న్యూస్)

నేటి నుంచి 'మిలాన్' మెరుపులు

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొననున్నాయి.మిలాన్ విన్యా సాల్లో కీలకమైన సిటీ పరేడ్‌ను ఈ నెల 22వ తేదీన ఆర్కే బీచ్‌లో నిర్వహించనున్నారు. ఈ పరేడ్‌కు ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కానున్నారు. మిలాన్–2024 విన్యాసాలను 'కమరడెరీ(స్నేహం)–కొహెషన్ (ఐక్యత)–కొలాబరేషన్(సహకారం)' అనే థీమ్‌తో నిర్వహిస్తున్నారు.

ఇప్పటి వరకు 11 'మిలాన్'లు..

వివిధ దేశాల మధ్య సహృద్భావ వాతావరణం, స్నేహ పూర్వక సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడంతోపాటు శత్రు సైన్యాలకు తమ బలం, బలగం గురించి తెలియజేసేందుకు 'మిలాన్' పేరుతో 1955 నుంచి విన్యాసాలు నిర్వహిస్తున్నారు. తొలిసారి జరిగిన విన్యాసాల్లో భారత్, ఇండొనేషియా, సింగపూర్, శ్రీలంక, థాయ్‌లాండ్ దేశాలు మాత్రమే పాల్గొన్నాయి. ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే 'మిలాన్'లో ఏటా దేశాల సంఖ్య పెరుగుతూ వస్తోంది. 2005లో సునామీ రావడం వల్ల మిలాన్ విన్యా సాలు రద్దు చేయగా.. 2001, 2016 సంవత్స రాల్లో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలు నిర్వహిం చడం వల్ల ఈ విన్యాసాలు జరగలేదు.ఈ విన్యాసాల్లో 2010 వరకు 8 దేశాలు మాత్రమే పాల్గొనగా.. 2012లో అనూహ్యంగా 16 దేశాలు పాల్గొన్నాయి. 2022లో విశాఖలో నిర్వహించిన విన్యాసాల్లో 35 దేశాలు పాల్గొనగా, 2023లో అండమాన్‌లో జరిగిన విన్యాసాల్లో 30 దేశాలు పాల్గొన్నాయి. ఈసారి ఏకంగా 50కి పైగా దేశాలు పాల్గొంటున్నాయి.

సాగర తీరంలో వివిధ దేశాల నౌకాదళాల సందడి

భారత నౌకాదళ ఆహ్వానం మేరకు మిలాన్–2024లో పాల్గొనేందుకు వచ్చిన వివిధ దేశాల నౌకాదళాలతో విశాఖ సాగర జలాలు కిటకిటలాడుతున్నాయి.భారత్‌తోపాటు యూఎస్ఏ, రష్యా, జపాన్, యూకే, ఆస్ట్రేలియా, సింగపూర్, దక్షిణాఫ్రికా, ఇండొనేషియా, ఫ్రాన్స్, ఈజిప్ట్, శ్రీలంక, వియత్నాం, మొజాంబిక్, సూడాన్, ఇజ్రాయిల్, ఖతర్, థాయ్‌లాండ్, మలేషియా, సోమాలియా, కెన్యా, మయన్మార్, న్యూజిలాండ్, టాంజానియా, కొమరోస్, మాల్దీవులు, బ్రూనే, ఫిలిప్పీన్స్, సౌదీ అరేబియా, ఒమన్, కాంబోడియా, దక్షిణ కొరియా, కువైట్, ఇరాన్, మడగాస్కర్, బంగ్లాదేశ్, బహ్రెయిన్, యూఏఈ, జిబౌటీ, ఎరిత్రియా, మారిషస్, సీషెల్స్, ఫిజీ, టోంగా, టోగో, పెరూ తదితర 50దేశాలకు చెందిన యుద్ధ నౌకలు, సబ్‌మెరైన్‌లు, హెలికాప్టర్లు, యుద్ధ విమానాలు విశాఖ చేరుకుంటున్నాయి.ఈ చరిత్రాత్మకమైన ఈవెంట్‌ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విశాఖ నగర ప్రజలకు తూర్పు నౌకాదళాధికారులు విజ్ఞప్తి చేశారు.

మిలాన్–2024 కార్యక్రమాలు ఇలా...

మొదటగా ఈ నెల 19 నుంచి 23 వరకు హార్బర్ ఫేజ్ విన్యాసాలు నిర్వహిస్తారు. 19న తొలి రోజు ప్రీ సెయిల్ డిస్కషన్స్, టేబుల్ టాప్ ఎక్సర్‌సైజ్ బ్రీఫింగ్స్, అతిథులకు ఐస్ బ్రేకర్ డిన్నర్ ఉంటాయి. 20న హెల్త్ ట్రెక్, ఆగ్రా, తాజ్‌మహాల్ సందర్శన, యంగ్ ఆఫీసర్ల ఆత్మీయ కలయిక ఉంటాయి. ఆర్‌కే బీచ్‌లో సిటీ పరేడ్ రిహార్సల్స్ నిర్వహిస్తారు. 21న క్రీడాపోటీలు, మేరీటైమ్ టెక్నికల్ ఎక్స్‌పో–2024 ప్రారంకోత్సవం, భారత యుద్ధ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ విజిట్, ద్వైపాక్షిక విన్యాసాలు, వివిధ దేశాల ప్రతినిధుల సిటీ టూర్, మిలాన్ విన్యాసాలు ప్రారంకోత్సవం, మిలాన్ విలేజ్ ప్రారంభ కార్యక్రమాలు ఉంటాయి. 22న అంతర్జాతీయ మేరీటైమ్ సెమినార్ ప్రారంభం, ప్రీసెయిల్ డిస్కషన్స్, సిటీ టూర్, ఆర్‌కే బీచ్‌లో ఇంటర్నేషనల్ సిటీ పరేడ్ నిర్వహించనున్నారు. 23న బుద్ధగయ పర్యటన, సిటీ టూర్‌తో హార్బర్ ఫేజ్ విన్యాసాలు ముగుస్తాయి.24 నుంచి 27 వరకు వివిధయుద్ధ నౌకలు, హెలికాప్టర్లు, ఎయిర్‌క్రాఫ్ట్‌లు, సబ్‌మెరైన్స్‌తో సీఫేజ్ విన్యాసాలు నిర్వహి స్తారు. 28న ఈసారి విన్యాసాల్లో భారత నౌకాదళానికి చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ షిప్స్ ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్య ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

సంత గోల..!

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలకు న్యాయం చేస్తారని సభ్యులు కోరుకుంటున్నారు.

సంత చిరువ్యాపారులకు ప్రత్యామ్నయం స్థలం..!

కార్పోరేటర్ పీతల మూర్తి యాదవ్

జీవీఎంసీ 22 వార్డు పిఠాపురం కాలనీ కళాభారతి రహదారి పై చిరువ్యాపారుల ప్రతి సోమవారం సంత పెట్టడం పట్ల వార్డు ప్రజలు, వాహనదారుల నుంచి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. వీరిని ప్రధాన రహదారిపైక గాక మరో ప్రత్యామ్నాయ స్థలంలోకి తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జీవీఎంసీ అధికారులతో చర్చించి ఈ మేరకు ఏర్పట్లు చేయడం జరుగుతుంది. త్వరలోనే వీరికి ప్రత్యామ్నాయ స్థలం చూపడం జరుగుతుంది. వార్డు ప్రజల సౌకర్యార్థం తీసుకొన్న ఈ నిర్ణయాన్ని స్వాగతించాల్సింది పోయి కొందరు రాజకీయం చేయడం బాధాకరం. కళాభారతి రోడ్లో ప్రతి రోజూ రోడ్డపై వ్యాపారం చేసేవారికి శాశ్వతంగా ఆదునీకరించిన మార్కెట్లో అవకాశం కల్పించడం జరిగింది. రహదారులపై ఎండలో , వానలో సామాగ్రికి భద్రత లేకుండా వ్యాపారం చేసినవరంతా ఎంతో సంతోషంగా మార్కెట్లో కి తరలి వెళ్లారు. అధికారుల సమక్షంలో లాటరీ పద్దతిలో నిష్పక్షపాతంగా షాపులు కేటాయించడం జరిగింది. మార్కెట్ ఆదునీకరణకు , విద్యదీకరణ, సదుపాయాల కల్పనకు రూ.15 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. సంత వ్యాపారులకు కూడా ఇబ్బంది లేకుండా వ్యాపారం చేసుకొనే అవకాశం త్వరలో కల్పించడం జరుగుతుంది. దీనిని రాజకీయం చేయడం తగదు. జీవీఎంసీ వైకాపా పాలనలో వుండగా ఆ పార్టీ కార్పోరేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న శివాజీ పార్క్ రోడ్, ఉషోదయ జంక్షన్ , శివాజీ పాలెం ఎ.యూ క్వార్టర్స్ వద్ద వందల బడ్డీలను తొలగించారు. పెద్ద వాల్తేరు వారాంతపు సంత కారణంగా ఇబ్బందులు తలెత్తితే దానిని ఆర్ సీ డీ ఆసుపత్రి రోడ్ కి తరలించారు. కళాభారతి రోడ్ లో సంత కారణంగా ఎమర్జెన్సీ లో అంబులెన్స్ లు కూడా వెళ్ళలేకపోతున్నాయి . సోమవారం కళాభారతి లో కార్యక్రమాలు వుంటే ట్రాఫిక్ జామ్ లు అవుతున్నాయి. వీటిని దృష్టిలో వుంచుకుని మరో సురక్షిత ప్రాంతానికి సంత ను తరలించనున్నాము. ఇతర ప్రాంతాల లో బడ్డీలను తిరిగి పెట్టించలేని కమ్యూనిస్టు నేతలు, వైఎస్సార్ కాంగ్రెస్ నేతలు కళాభారతి రహదారి అంశాన్ని రాజకీయం చేయడం వారి ద్వంద వైఖరికి నిదర్శనమని మూర్తి యాదవ్ పేర్కొన్నారు.

సంక్షేమానికి చంద్రబాబు.. అరాచకాలకు జగన్

(మొదటి పేజీ తరువాయి)

పోతే ఎన్నో సమస్యలు గత కొన్ని సంవత్సరాలుగా అపరిస్కృతంగానే మిగిలిపోయాయని చివరికి ఆయా సమస్యలు ఎన్నికల ప్రచార అస్త్రాలుగా పనికి వస్తున్నాయి తప్ప నియోజకవర్గ ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆక్షేపించారు. ఇకపోతే ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనాకాలం పూర్తయిపోతుంది తప్ప ఇచ్చిన హామీలలో ఒకటి కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని ప్రజలను అన్ని వర్గాల ను మభ్యపెట్టే విధంగా ప్రకటనలు గుప్పిస్తున్నారని అన్నారు. వైయస్సార్ నాయకులు రాష్ట్ర సంక్షేమము అభివృద్ధిపై చర్చకు వస్తారా వాటిపై చర్చించేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని గతంలోనే ఈ విషయాన్ని ఆయా నేతలు దృష్టికి తీసుకెళ్లి గుర్తు చేశారు. సిద్ధం సభల ద్వారా జగన్ అశుద్ధ మాటలు ఆడుతున్నారని ఇప్పటికే ఆ పార్టీలో 77 మంది ఎమ్మెల్యేలను సీట్లు మార్చి మడత పెట్టారని మిగిలిన ఎమ్మెల్యేలకు కూడా రానున్న ఎన్నికల్లో ప్రజలు మడత పెట్టడం ఖాయమని జోస్యం చెప్పారు. బటన్ నొక్కడం ద్వారా ప్రజల ఖాతాల్లో పది రూపాయలు వేసి వెనుక దారి నుండి వివిధ రూపాలలో వంద రూపాయలు ప్రజా ధనాన్ని తన ఖాతాల్లో వేసుకుంటున్నారని ఇప్పటివరకు అమాయకంగా ఉన్న ప్రజలు అప్రమత్తమై రానున్న ఎన్నికల్లో ఘరానా మోసానికి ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

ఫ్యాను రెక్కలు ప్రజలే విరగ్గొడతారు.. రానున్న ఎన్నికల్లో సైకిల్ బయట ఉండటం కాదని ఫ్యాన్ రెక్కలను విరగ్గొట్టి మూలకి చేర్చుతారని ప్రజలు అందుకు సిద్ధంగా ఉన్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా సిద్ధంగా ఉండాలని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు పేరు చెప్తే రైతు రుణమాఫీ పసుపు కుంకుమ డీఎస్సీ జాబ్ క్యాలెండర్ రంజాన్ తోఫా పండగ కానుకలు గుర్తుకొస్తాయని అలాగే జగన్ రెడ్డి పేరు చెప్పితే బాబాయిపై గొడ్డలి వేటు కోడి కత్తి శ్రీను కేసు ల్యాండ్ సాండ్ వైను మైను గుర్తుకు వస్తాయని రానున్న ఎన్నికల్లో పూర్తి మద్యపాన నిషేధం చేసి ఓటు అడుగుతానన్నా జగన్ రెడ్డి ఉత్తరప్రగల్భాలు ఏమయ్యాయని కేవలం పాలనా కాలం మొత్తం నిరంకుశ పాలనకు రాజకీయ కక్ష సాధింపు సరిపోయిందని ప్రజలకు ఏమాత్రం ఆలోచించలేదని ఆక్షేపించారు. ప్రజలు కూడా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు రాష్ట్ర అవసరాలు ముఖ్యంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజన ప్రాంతాలు ఎవరు అధికారంలోకి వస్తే మేలు జరుగుతుందో ఎవరి వలన నష్టపోయేమో అన్న విషయాన్ని స్పష్టంగా తెలుసుకున్నారని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన కోటముకి ఆదరణ చూపించి ఓటు రూపంలో మద్దతు పలికి ఓటమి అధికారంలోకి వచ్చే విధంగా ముందుకు వెళ్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కండ్రిక మల్లేషు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాలూరి శ్రీనివాసరావు తాడంగి రామారావు తదితరులు పాల్గొన్నారు.

వడ్డాది లో గ్రామ వాలంటరీలును సత్కరించిన ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్: మండలంలో వడ్డాది గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ వాలంటరీ లను ఘనంగా సత్కరించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పొరపాటున టిడిపి అధికారంలో కి వస్తే ప్రస్తుత సంక్షేమ పథకాలన్నీ రద్దు చేస్తారని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. గ్రామ వాలంటీర్లు సేవలు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో అద్భుతంగా పనిచేస్తున్నాయని అన్నారు. వచ్చే రెండు నెలలు వాలంటీర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. జగన్ మళ్ళీ గెలిస్తే వాలంటీర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాకవరపు నాగేశ్వరి దేవి, జడ్పిటిసి దొండా రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు జోగా కొండబాబు, వైస్ ఎంపీపీ గొంపా చినబాబు, స్థానిక ఎంపీటీసీ సభ్యులు, మండల వైసిపి యూత్ ప్రెసిడెంట్ వేపాడ మధు, మండలంలో ఉన్న పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికలపై పూర్తిస్థాయి అవగాహన అవసరం

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా జాతీయ స్థాయి మాస్టర్ ట్రైనీలు ఎస్.కె. సేథియా, డా. మొహమ్మద్ రెహన్ రాజా, అతీక్ అహ్మద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారుఅనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు త్వరలో జరగనున్నాయని, ఇందుకు ఎన్నికల అధికారులకు పూర్తిస్థాయి అవగాహన అవసరమని అన్నారు. ఈ నెల 12 నుంచి ఐదు రోజుల పాటు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని, తద్వారా ఏఆర్ఓలు తమ సందేహాలను నివృత్తి చేసుకోగలిగారని గుర్తు చేశారు. ఈసారి కేంద్ర ఎన్నికల సంఘం కొత్తగా జారీచేసిన మార్గదర్శకాలు, సూచనలను తు.చ తప్పక పాటిస్తూ అధికారులు ముందుకు వెళ్లాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకోసం ఎన్నికల అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు జాతీయస్థాయి మాస్టర్ ట్రైనీలు వచ్చారని, వారి శిక్షణలో ఎన్నికలు ప్రారంభం నుంచి ముగిసే వరకు కొనసాగాల్సిన పూర్తి ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని, సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నిక

మట్టిలో మాణిక్యం పల్లె విద్యార్థిని

భీమునిపట్నం రూరల్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ : భీమిలి మండలం, తాటితూరు పంచాయతీ కి చెందిన ఉండబట్ల నర్సింగ్ రావు కుమార్తె ఉండబట్ల అర్చన బొయిప్పాలెం చైతన్య కళాశాల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం యంపిసి మెయిన్స్ లో 100/97 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరిగింది. చైతన్య కళాశాల యాజమాన్యం తో పాటు గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు, ఆ విద్యార్థిని అభినందించారు. విద్యార్థిని అర్చన మాట్లాడుతూ నాకు చదువు అంటే చాలా ఇష్టం.మా చిన్నాన్న అయిన ఉండబట్ల చిన్నారావు (చిత్రం) మంచి క్రమశిక్షణ తో పాటు పట్టుదల తో చదివి మంచి పేరు తెచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పేవారని ఆయన అందించే స్ఫూర్తి తోనే నేను ఏదైనా సాందించగలననే నమ్మకం కలిగింది అని, నాకు మంచి భోదన అందించిన చైతన్య కళాశాల యాజమాన్యం కి, నా తల్లితండ్రులు కు, బాబాయ్ కి దన్యవాదాలు తెలిపారు

నూతన సామాజిక భవనం ప్రారంభోత్సవం

అక్కయ్యపాలెం,ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వ వార్డు ధర్మానగర్ ప్రాంతంలో 19లక్షల 80 వేల రూపాయల వ్యయంతోలి నిర్మించిన నూతన సామాజిక భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం జీవీఎంసీ 55వార్డు కార్పొరేటర్ కె వి యన్ శశికళ గారు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా భాధ్యతలు స్వీకరించిన తరువాత ప్రజలకు సంక్షేమ ఫలాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలులో భాగంగా మౌలిక వసతులు కూడా కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారని అలాగే ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండే విధంగా అంగనవాడి కేంద్రాలు మరియు సామాజిక నూతన భవనాలను కూడా నిర్మిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, రత్నాకర్, ఎడ్ల సిద్ధార్థ, గంగ మహేష్ , దుప్పలపూడిశ్రీను,55వార్డు సీనియర్ నాయకులు, సొండి సురేష్, బి శివప్రసాద్, మహేశ్వర రెడ్డి, వై వి యన్ రాజు,కరుణ,నాగలక్ష్మి,లక్ష్మి, అనురాధ, ఎం డి గౌస్ , జామి దాస్,బి మోహన్, కనక రాజు, పోలరాజు,క్రాంతి యువజన ప్రగతి మండలి సభ్యులు,జీవీఎంసీ అధికారులు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న

నూతన కలెక్టర్ విజయ సునీత

పాడేరు,ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్ అల్లూరి సీతారామ రాజు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించే ముందు లశ్రీ శ్రీ మొదకొండమ్మ అమ్మవారిని నూతన కలెక్టర్ విజయ సునీత దర్శించాకొన్నారు, పూజ చేసిన పిదప అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు కలెక్టర్ కు అమ్మవారి చిత్ర పటాన్ని బహూకరించి వేద ఆశీర్వాదాలు అందజేశారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన పాత్రికేయలు

పాడేరు:ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్ : అల్లూరి సీతా రామరాజు రెండవ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం. విజయ సునీత ను గిరిజన విలేకర్ల బృందం సభ్యులు సి హెచ్ వి రమణ, సునీల్ కుమార్, సూర్య రావు, రామచ%టూ%డ్రుడు సోమవారం కలెక్టర్ చాంబరులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. గిరిజన ప్రాంతంలో నెలకొన్న ప్రదానం సమస్యలను, విలేకర్లు ఎదుర్ కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకోని వెళ్లారు, వాటి పరిష్కరానికి తమ వంతు కృషిచేయాలనీ కోరారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలని టీడీపీ అధ్యక్షుడికి వినతి

డుంబ్రిగుడ, ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్:- ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక టిడిపి మండల అధ్యక్షుడు టి సుబ్బారావుకు ఆ సంఘం నాయకులు వినతి పత్రం అందజేసి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షుడు వి మహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని పార్టీల మండల అధ్యక్షులకు వినతి పత్రాలను అందజేస్తున్నామన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. కానీ ఇక్కడ రాష్ట్రంలో మాత్రం అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ వివిధ సమావేశాల్లో 118 సార్లు ఓ పి ఎస్ ను అమలు చేస్తానని చెప్పి ,జిపిఎస్ ను తీసుకొచ్చి ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేశారని చెప్పారు. సిపిఎస్ రద్దు చేయకపోతే లక్షలాదిమంది ఉద్యోగులు నష్టపోతున్నారని, దీంతోపాటు మృతి చెందిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబానికి దిక్కు లేకుండా పోతుందని చెప్పారు.సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు అయ్యేంతవరకు యుటిఎఫ్ పోరాటం కొనసాగిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎస్ కన్నయ్య, కార్యదర్శి సత్యనారాయణ, సీతన్న, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటాను

ప్రభుత్వ పథకాలు మరింత చేరువ చేస్తాను-నూతన కలెక్టర్ విజయ సునీత

పాడేరు,ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రభుత్వ పథకాలు ప్రజలకుమరింత చేరువయ్యేలా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ విజయ సునీత స్పష్టం చేసారు. సోమవారం జిల్లా రెండవ కలెక్టర్ గా ఆమె చార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా తనను కలసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, గొప్ప సంస్కృతీ, సంప్రదాయాలు, చరిత్రతో పాటు అల్లూరి లాంటి మహనీయులు నడచిన ఈ నేలలో, ఈ జిల్లాకు కలెక్టర్ గా భాధ్యతలు స్వీకరించటం అదృష్టంగా, గర్వంగా ఉందన్నారు. తన కెరీర్ పరంగా ఒక గ్రామీణ డివిజన్ లోనే ప్రారంభం అయిందని, అదేవిధంగా గ్రామీణ వాతావరణం, గిరిజన ప్రజలకు సేవ చేయగలిగే అత్యున్నత పదవి జిల్లా కలెక్టర్ గా పని చేయటానికి రావడం ఒక అపురూపమైన అవకాశంగా భావిస్తున్నాని వివరించారు. ఈ అవకాశాన్ని నేను వినియోగించుకుని ఇక్కడ ఈ ప్రజల అవసరాల మేరకు వారి కావాల్సినటువంటి పథకాలు మరింత చేరువ చేయడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా రి ఆర్గనైజేషన్ తర్వాత అల్లూరి సీతారామరాజు జిల్లా కొత్తగా అవతరించడం, జిల్లా కలెక్టర్ ను ప్రజలు స్వయంగా కలిసి వారి సమస్యలు చెప్పుకోవడానికి ఒక మంచి అవకాశం ఏర్పడిందని, ఈ జిల్లాకు ఒక మహిళా కలెక్టర్ గా మొదటి సారిగా రావడం మంచి అవకాశంగా భావించి వారందరికీ కూడా నా తరపున సేవ చేయడానికి ప్రయత్నిస్తానని స్పష్టం చేసారు. జిల్లాలో మెరిట్స్, అవకాశాలు ఇతర మౌలిక సదుపాయాలు వ్యవస్థలో లోపాలు అధ్యయనం చేసి వాటిని అధిగమించడానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ ప్రాంతం మీద అవగాహన పెంచుకున్న తర్వాత తప్పనిసరిగా ఇక్కడ కావాల్సినటువంటి అవసరాల మేరకు గత కలెక్టర్ సుమిత్ కుమార్ కొనసాగించిన మార్గంలోనే నా ప్రయత్నాన్ని కూడా కొనసాగిస్తానని అన్నారు. ఇతర డిపార్ట్మెంట్స్ వ్యవహారాలకు సంబంధించి ప్రత్యక్షంగా ఒక్కొక్క డిపార్ట్మెంట్ ద్వారా ఫీడ్బ్యాక్ తీసుకున్న తర్వాత, ఆయా డిపార్ట్మెంట్ హెడ్ ద్వారా మాట్లాడి ప్రత్యేక దృష్టి పెట్టి ఒక కార్యాచరణ ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. మొదటి పోస్టింగ్ లోనే 2009 ఎలక్షన్

నిర్వహించడం జరిగిందని, ఆ అనుభవంతో రానున్న జనరల్ఎలక్షన్స్ ప్రశాంతంగా నిర్వహిస్తానని చెప్పారు. ఐతే ఎన్నికలకు సంభందించి ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాల మీద అవగాహన పెంచుకొని కాలానుగుణంగా ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు అనుసరించి ప్రణాళిక బద్ధంగా ముందుకు వేల్తామన్నారు. ముఖ్యంగా మన జిల్లా పూర్తిగా రిమోట్ ఏరియా కాబట్టి ఇక్కడ ఇతర జిల్లాలతో పోలిస్తే తప్పనిసరిగా ఒక ప్రత్యేకమైనటువంటి కార్యాచరణ ప్రణాళిక అవసరం అని అభిప్రాయం వ్యక్తం చేసారు. కచ్చితంగా కమ్యూనికేషన్ రవాణా రెండు విషయాల మీద దృష్టి పెడతామన్నారు

పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయండి : వైద్యాధికారి డా " సీతల్ వర్మ

అసిస్టెంట్ ప్రసాద్, శేషుబాబు, కృష్ణంనాయుడు పాల్గొన్నారు.

కొత్తవలస ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో వైద్యాధికారి డా " సీతల్ వర్మ ఆధ్వర్యంలో మార్చ్ 3న మొదటి ఆదివారంజరగబోయే పల్స్ పోలియో కార్యక్రమము విజయవంతం చేయాలని డాక్టర్ సీతను వర్మ అన్నారు. అదేవిధంగా బూత్ లెవెల్ సిబ్బంది కి శిక్షణా కార్యక్రమం ఇవ్వడం జరిగినట్లు సి. హెచ్. ఓ. కృప తెలిపారు. పీహెచ్ సి పరిధిలో 25 బూతుల్లో అప్పుడే పుట్టిన పిల్లలు నుండి 5 సంత్సరాలు పిల్లలు కి 4027 మందికి పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు కొత్తవలస రైల్వే స్టేషన్, కాంప్లెక్స్ లో కూడా బూత్ లెవెల్ లో ఈ కార్యక్రమము జరుగుతుంది. వాక్సిన్ వి. వి. ఎమ్. పట్ల తీసుకోవలసిన తీసుకోవలసిన జాగ్రత్తల పై అంగన్వాడీ, ,కి లకు, ఆశ కార్యకర్తలు కి ఆరోగ్య సిబ్బందికి ఈ శిక్షణా కార్యక్రమమును వైద్యాధికారి ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమములో కృప, రమణమ్మ, సూపర్వీజర్స్ సూరిదేముడు, బేబీ రాణి, హెల్త్

వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరగటం ఖాయం

పాడేరు, ఫిబ్రవరి 19,మేజర్న్యూస్ :వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం సిద్ధంగా ఉన్నారని పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పాడేరు నియోజకవర్గం పాడేరు మండలం కుమ్మరి పుట్టు ఆమె నివాస గృహమందు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాడేరు నియోజకవర్గం ఉన్న వైసీపీ నాయకులు

వైసీపీ నాయకులతో చర్చకు మేం సిద్ధం

పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం తెదేపా ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఎక్కడ అభివృద్ధి చేశారు చర్చకు రావాలని మేము చర్చకు సిద్ధంగా ఉన్నామని ఆమె అన్నారు.బూటకపు ప్రసంగాలు కాదు...దమ్ముంటే నాతో బహిరంగ చర్చకు సిద్ధమా? అన్నారు.ఎవరి పాలన స్వర్ణయుగమో...ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం? చర్చకు వచ్చే దమ్ముందా జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కి పాడేరు నియోజకవర్గం లో ఉన్న వైసీపీ నాయకులకు ఉందా అన్నారు.జగన్ సిద్ధం అని సభలు పెట్టి...అశుద్ధం మాటలు చెపుతున్నాడన్నారు.2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్ అన్నారు.ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్ మదతపెట్టాడు మిగిలిన వాళ్లను 50 రోజుల్లో ఇక జనం మదత పెడతారన్నారు.రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడమా?.రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి కాదు...ఏ ఊరుకెళ్లినా నీ 5 ఏళ్ల పాలనా విధ్వంసం కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగబ్బాడ సింహాచలం, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు బర్సింగి, శ్రీనివాసరావు,కోడా కోటి బాబు, ఏ రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు

వాలంటీర్లు సేవలకు కృతజ్ఞతలు

-పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్

పరవాడ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్లో వాలంటీర్ సేవలకు కృతజ్ఞతలు అన్నారు సోమవారం స్థానిక మరిడి మాంబ కళ్యాణ మండపం లో నాల్గవ ఏడాది ఉత్తమ వాలంటీర్ల సేవలకు సేవ మిత్ర - సేవ రత్న - సేవ వజ్ర పురస్కారాల ప్రదానోత్సవం లో భాగంగా ఎంపిక అయిన గ్రామ వాలంటీర్లకు పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేతుల మీదుగా వారిని సన్మానించి ధ్రువీకరణ పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజ్ మాట్లాడుతూ పరవాడ మండలం లో 286 మంది ఎంపిక అయ్యారనీ అన్నారు.ఇందులో భాగంగా వజ్ర - 1, రత్న - 5, మిత్ర - 279 మంది అర్హులు అయినట్టు తెలిపారు. వాలంటీర్లు గొప్ప సేవకులని పేర్కొన్నారు. ఉత్తమ వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర మూడు కేటగిరీల్లో ప్రభుత్వం వరుసగా నాల్గోవ ఏడాది అవార్డులుతో సత్కరిస్తోందన్నారు. నియోజక వర్గంలో వాలంటీర్లుకు ఏ కష్టమొచ్చినా తాను తోడుగా నిలుస్తానన్నారు.తన కుటుంభ సభ్యులే వలే భావిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు ,పరవాడ మండల వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , పరవాడ మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జె ఏసికన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, భారణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, వై.సి.పి నాయకులు కాపలి రాజు, డెక్క శ్రీనివాసరావు, వెన్నెల సింహాద్రి, బండారు శ్రవణ్, మండల పరిషత్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి. వి రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు , సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్ లు తదితరులు పాల్గొన్నారు

స్పందన అర్జీల సమాధానం సంతృప్త స్థాయిలో వుండాలి

-జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 19 ,మేజర్ న్యూస్ :స్పందన కార్యక్రమంలో సమర్పించే దరఖాస్తులు, ఫిర్యాదులకు తెలిపే సమాధానాలు సంతృప్త స్థాయిలో వుండాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ అర్జీలను వీలైనంత వేగంగా పరిష్కరించాలన్నారు. త్రిప్పి పంపే దరఖాస్తు లేదా ఫిర్యాదుపై ముక్తసరిగాకాకుండా తిరస్కరణ గూర్చి వివరంగా తెలియజేయాలన్నారు. కలెక్టరుతో పాటు జాయింట్ కలెట్టరు ఎమ్.జాహ్నవి, అసిస్టెంట్ కాకుండా కలెక్టర్ బి. స్మరణ్ రాజ్, భూసర్వే సహాయ సంచాలకులు ఎస్.గోపాలరాజ దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సి.ఈ.ఓ. పోలినాయుడు, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఏ.హేమంత్, జిల్లా పంచాయితీ అధికారి ఆర్. శిరీషారాణి, జిల్లా ట్రజరీ అధికారి వి.లక్ష్మీ సభాషిణి, బి.జె.ఆర్. సుజల స్రవంతి ఎస్.డి.సి. కె.రమామణి, సి.పి.వో. జి.రామారావు, విద్యుత్ శాఖ ఈ.ఈ. రాజశేఖర్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డుమా పి.డి. ఈ.సందీప్, పి.ఆర్.ఈఈ వీరునాయుడు, డి.ఎస్.ఓ. కె.వి.ఎల్.ఎన్. మూర్తి, జిల్లా విద్యాశాఖాధికారి మహాలక్ష్మమ్మ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పి.డి. అనంతలక్ష్మి, సంక్షేమ శాఖ డిడిలు కె.రాజెశ్వరి, అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

25న జరిగే ఎ.పి.ఎస్.సి. పరీక్షలను సజావుగా నిర్వహించాలి

-జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి

అనకాపల్లి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:జిల్లాలో ఈనెల 25వ తేదీన నిర్వహించే ఎ.పి.పి.ఎస్.సి. పరీక్షలు సజావుగే జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో ఈ విషయమై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముందస్తు ఏర్పాట్లలో చిన్న పొరపాటుకు కుడా ఆస్కారమీయకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జిల్లాలోని అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, మాకవరపాలెం లలో 33 విద్యా సంస్థల్లో ఉ.గం.10-30ల నుండి మధ్యాహ్నం 1-00 వరకు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాలలో తగిన మౌలిక వసతులు ముందుగా కల్పించాలన్నారు. పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 10,627 మంది అభ్యర్థులు హాజరవు తారని చెప్పారు. రూట్ ఆఫీసర్స్ అయిన జిల్లా అధికా రులు లైసన్ అధికారులైన తాశీల్దార్లు, ఎం.పి.డి.వో.లు వారికి కేటాయించిన పనుల్లో ఎటువంటి లోపాలు లేకుం డా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, తాశీల్దార్లు, ఎం.పి.డి.వోలు, సెక్షన్ సూపరింటెండెంట్ డి.రామ్మూర్తి, ఎస్.ఎ. రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి కింద చెక్కులు పంపిణీ

విజయనగరం టౌన్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:నియోజకవర్గ పరిధిలో 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద చెక్కులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అందజేశారు. ఈరోజు ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 28 లక్షల 64 వేల రూపాయల గల చెక్కులను 15 మందికి అందజేశారు. నగరం, మండల పరిధిలో ఉన్న లబ్ధిదారులు చెక్కులను అందుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ముఖ్యమంత్రి వైఎస్ ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొనేవారు, మృత్యువాత పడిన నిరుపేద కుటుంబాలకు అనేక రూపాలలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి కింద నిధులను మంజూరు చేస్తున్నారన్నారు.

పీవీటీజీలకు ఉచితంగా విద్యుత్ మీటర్లు

ఏపీఈపీడీసీఎల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యప్రతాప్.

డుంబ్రిగుడ మేజర్ న్యూస్:-గిరిజన ప్రాంతంలోని పీవీటీజీలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా విద్యుత్తు మీటర్లను అందజేస్తుందని ఏపీఈపీడీసీఎల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యప్రతాప్ అన్నారు. మండలంలోని కండ్రుం పంచాయతీ పనసపుట్టు లాసేరుగుడ, అరమ పంచాయతీ గొలంబో గ్రామాల్లో ఆయన సోమవారం పర్యటించారు. పీవీటీజీ గిరిజనులకు పంపిణీ చేసిన ఉచిత విద్యుత్తు మీటర్లను ఇంటింటికెళ్లి పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పర్యటించిన ఆయన పీవీటీజీ గిరిజనులతో మాట్లాడ్లారు. ఉచిత విద్యుత్తు మీటర్లకు రూపాయి చెల్లించవద్దని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీటీవీజీల గ్రామాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో జన్మన్ పథకాన్ని అమలు చేస్తూ ఉచితంగా విద్యుత్తు మీటర్లను కల్పిస్తోందని చెప్పారు. నూతన గృహలతోపాటు, పాత వాటికి లేని ఇళ్లకు ఉచిత విద్యుత్తు మీటర్లను కల్పిస్తున్నామని చెప్పారు. గృహ అవసరాలకే మాత్రమే మీటర్లను కల్పిస్తున్నామని, దీన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు. ఈఈ వీడీవీ రామక్రిష్ణ, ఈఈ కన్స్ట్రక్షన్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డీఈఈ సురేష్ కుమార్, అరకు ఏఈ సత్యనారాయణ, లైన్ మన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన పిఓవి అభిషేక్

పాడేరు,ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్ : అల్లూరి సీతా రామరాజు రెండవ జిల్లా కలెక్టర్ గా బాధ్యతులు స్వీకరించిన ఎం. విజయ సునీత ను ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ సోమవారం కలెక్టర్ చాంబరులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. పాడేరు ఐటిడి ఏ పరిధిలో చేపట్టిన గిరిజనాభివృద్ధి పథకాల గురించి పి ఓ వివరించారు. జాతీయ రహదారి 516 ఇ నిర్మాణపు పనులు, గిరిజన సంక్షేమ విద్య, వసతి గృహాల నిర్వహణపై పి ఓ వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అరుకు అసెంబ్లీ నియోజకవర్గంలో చేపట్టిన ముందస్తు చర్యలు, ఎన్నికల అధికారుల శిక్షణా తరగతులు గురించి చర్చించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా గిరిజనాభివృద్ధికి చేపట్టిన పనుల గురించి తెలియ జేసారు. అటవీ హక్కు పత్రాల పంపిణీ, జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, రైతులకు చెల్లించిన నష్ట పరిహారాలను తెలియ జేసారు.

ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు సత్కారం

దేవరాపల్లి, ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ : దేవరాపల్లి గ్రామంలో ఉత్తమ సేవలందించి సేవా వజ్రా, సేవ రత్న అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకు ఘన సత్కారం లభించింది. స్థానిక సచివాలయం 2లో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజేశ్వరి మాట్లాడుతూ ఉత్తమ సేవలు అందించి మంచి గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. సేవా వజ్రా, సేవా రత్న అవార్డులు అందుకున్న పల్లా రాజు, కందుల పరమేశ్వరిలను వారు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈవో పిఆర్డి సంతోష్ నళిని, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపిటిసి మొల్లి కృష్ణమూర్తి, వార్డు మెంబర్లు చొక్కాకుల భవాని, కాటపల్లి సృజన, పంచాయతీ కార్యదర్శి ఎస్. శ్రీనివాసరావు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు, గర్భిణులలో రక్తహీనత గలుగకుండా చర్యలు

-జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 19, మెజర్ న్యూస్:జిల్లాలో విద్యార్థులు, గర్భిణులు రక్తహీనతకు గురి కాకుండా ప్రణాళికాయుతంగా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. ఈ విషయమై సోమవారం ఆయన జిల్లాలోని పి.హెచ్.సి.ల డాక్టర్లు, మండల విద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏయే గ్రామాలు, సచివాలయ పరిధిలో రక్తహీనత వున్నదో గుర్తించి తగిన పౌష్టికాహారం, మందులు వాడేవిధంగా చూడాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను గూర్చి మండలాలు, పాఠశాలల వారిగా విద్యార్థులలో కలిగిన రక్తహీనత గురించి సమీక్షించారు. తరువాత గర్భిణుల గూర్చి చర్చించారు. కొన్ని మండలాలు, ప్రాంతాలలో తగ్గుదలకు గల కారణాలను విశ్లేషించి తగిన విధంగా పౌష్టికాహారం, మందులు వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కారణాలపై ఉపాధ్యాయులు, అంగన్ వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది ద్వారా పూర్తి అవగాహణ కలిగించాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ.హేమంత్, జిల్లా విద్యాధికారి మహాలక్ష్మమ్మ, స్త్రీ శ

కళ్యాణంమహోత్సవంకు ఏర్పాట్లుపూర్తి

పంపిణీకి సిద్ధం చేసిన లడ్డు ప్రసాదం... ఈవో సూర్యనారాయణ వెల్లడి

గరుగుబిల్లి,ఫిబ్రవరి19, మేజర్‌న్యూస్: తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళ వారం నిర్వహించనున్న శ్రీ వేంక టేశ్వర స్వామి, పద్మావతి అమ్మవార్ల కళ్యాణ మహోత్స వముకు దేవస్థానం అధికారు లు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే కళ్యాణ మహోత్సవం నిర్వహించేందుకు అవసరమైన స్థలమును చదును చేయిం చడంతోపాటు కల్యాణంలో భక్తులు కూర్చునేందుకు వీలుగా ప్రాంగణం మొత్తం సిద్ధం చేశారు.కళ్యాణ మహోత్సవంకు పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రానున్న దృష్ట్యా ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి వి సూర్య నారాయణ, దేవస్తానం ట్రస్టు బోర్డు చైర్మన్ మర్రాపు సత్యన్నారాయణ లు తెలి పారు. మంగళవారం ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, ధ్వజారోహణము, వాస్తు యోగేశ్వరం విశేష హోమ ములు, తదితర పూజా కార్యక్రమం జరుగుతాయని తెలిపారు. అదేవిధంగా ఉద యం 9 గంటలకు ఎదురు సన్నాహోత్సవము శ్రీ స్వామి వారి తిరువీధి మహోత్సవము నిర్వహించనున్నామని ఈవో సూర్యనారాయణ పేర్కొన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవమును వీరఘట్ట%శీ%కు చెందిన ప్రముఖ యజ్ఞ యాగకర్త పలు దేవా లయాల ప్రతిష్టాపకులు బ్రహ్మశ్రీ ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ పర్యవేక్ష ణలో

పాంచరాత్ర ఆగమ శాస్త్ర పండితులు శ్రీమాన్ సత్తె నర సింహచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు, వి వి శశి ధర్ ల ఆధ్వర్యంలో పాణిగ్ర హణ మహోత్సవం అత్యంత వైభవముగా జరిపించ నున్నా మన్నారు. కళ్యాణమును జరిపించు కొనదలుచుకున్న భక్తులు 500/ రూపాయలు రుసుము చెల్లించి తమ గోత్ర నామాలతో పేర్లు నమోదు చేయించు కోవాలని కోరారు. అదేవిధంగా భక్తులకు పంపిణీ చేసేందుకు

అవస రమైన లడ్డు ప్రసాద మును సిద్ధం చేయడం జరిగిందని ఈవో సూర్యనారా యణ పేర్కొన్నారు. ఈమేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

రోడ్డు భద్రతపై అవగాహన లేకే ప్రమాదాలు

రవాణా శాఖ ఉప కమిషనర్ రవీంద్ర నాథ్

విజయనగరం బ్యూరో ఫిబ్రవరి 19(మేజర్ న్యూస్):రోడ్డు భద్రతపై సరైన అవగాహన లేకపోవడం వల్ల ప్రతిరోజు దేశంలో ఎక్కడో ఒకచోట ప్రమాదం జరగటం ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని రవాణా శాఖ ఉప కమిషనర్ రవీంద్రనాథ్ తెలిపారు. సోమవారం రవాణా శాఖ కార్యాలయంలో35వ జాతీయరహదారి భద్రతా మాసత్సవాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి భద్రత మాసోత్స ఉత్సవాలు విజయవంతం నిర్వహించిన కార్యాలయ సిబ్బందికి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనవరి 20 నుండి ఫిబ్రవరి 19 వరకు జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ జాతీయ రహదారి భద్రత మాసో త్సవాలు ముఖ్య ఉద్దేశం ప్రమాద రహిత దేశంగా చేయడం అన్నారు. ఇందులో భాగంగా రోజుకి ఒక కార్యక్రమం చొప్పున నెలరోజుల పాటు రహదారి భద్రతకు సంబంధించిన ప్రజలకు, విద్యార్థులకు వాహన చోదకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ రోడ్డు ప్రమాదా ల్లో 50% కంటే ఎక్కువ యువకులే ఉన్నారు. విద్యార్థి దశ నుంచి రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని ట్రాఫిక్ నిబంధన గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎం రమేష్ ఏ వెంకటరమణ, యు దుర్గాప్రసాద్,కె రవిశంకర్ ప్రసాద్, ఐ ఐశ్వర్య లక్ష్మి, పరిపాలన అధికారి ఎన్ లత కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గ్రామ వాలంటీర్ల సేవలు అమోఘం

సర్పంచ్ మహేష్ వెల్లడి..... సేవామిత్రలకు ఘనంగా సత్కారం

గరుగుబిల్లి, ఫిబ్రవరి19, మేజర్ న్యూస్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అంద జేయడములో వాలంటీర్ లు చేస్తున్న సేవలు అమోఘమని రావుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్) అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామ సచివాలయంలో వాలం టీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా సేవామిత్రలుగా ఎంపికైన వాలంటీర్లకు సోమ వారం ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశం లో సర్పంచ్ మహేష్ మాట్లా డుతూ వాలంటీర్లు చేస్తున్న సేవలను కొనియాడారు. నామమాత్రపు వేతనాలకు వాలంటీర్లు అందిస్తున్న సేవ మరువ లేనివన్నారు. ఎంపి డివో పైల సూర్యనారాయణ ప్రభుత్వ సేవలు నూటికి నూరు శాతం ప్రజల చెంతకు వెళ్లడా నికి వాలంటీర్లు శ్రమకు మించి పని చేస్తున్నారన్నారు. గ్రామ వాలంటీర్లును ఆదర్శంగా ప్రతి ఒక్కరు తీసుకొని సేవా మార్గం లో నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచా యతీ కార్యదర్శులు బలగ వెంకట సాయికృష్ణ ఆరిక మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు మరువలేనివి

"సేవారత్న"కుఎంపికైన షేక్ రహీనాకు సత్కారం

సన్మానించిన సర్పంచ్ మహేష్, ఎంపీడీవో సూర్యనారాయణ లు..

గరుగుబిల్లి, ఫిబ్రవరి19, మేజర్ న్యూస్: సంక్షేమ పథకాలు తో పాటు ఇతర అభివృద్ధి కార్య క్రమాల అమల్లో ఎటువంటి పక్షపాతము, అవినీతికి తావు లేకుండా క్షేత్రస్థాయిలో విశేష సేవలం దిస్తున్న వాలంటీర్ల సేవలు మరువ లేనివని రావు పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్) అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామ సచివాలయం నుండి సేవా రత్నకు ఎంపికైన షేక్ రహీనాను సర్పంచ్ మహేష్ తో పాటు ఎంపీడీవో పైల సూర్యనారా యణలు సోమవారం ఘనంగా సత్క రించారు. ఈ సందర్భం గా జరిగిన సమావే శంలో ఎంపిడివో సూర్యనారాయణ మాట్లాడుతూ అర్హులందరికీ పారద ర్శకస్త్రగా ప్రభుత్వ పథకాలను వాలంటీర్లు అందజేయడం జరుగు తుందన్నారు. ఈకార్య

క్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు బలగ వెంకట సాయికృష్ణ ,ఆరిక మోహన రావుతో పాటు పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొ న్నారు

శ్రీవెంకటేశ్వర స్వామికి శేష వస్త్రములు సమర్పణ

ఈవో సూర్యనారాయణ ,ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సత్యనారాయణలు

గరుగుబిల్లి, ఫిబ్రవరి 19, మేజ ర్ న్యూస్: తోటపల్లి శ్రీవేంక టేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం లు సందర్భ ముగా సోమవారం శ్రీస్వామి వారి కళ్యాణం అంకురా రోహణం జరిగింది. ఈ సంద ర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి, మరియు కోదండరామ స్వామి ఆలయాల ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మర్రాపు సత్యనారాయణ , దేవస్థానం కార్యనిర్వహణా ధికారి వివి సూర్యనారాయణ లు శ్రీస్వామి వారికి శేష వస్త్రములు, మరియు పూజా సామాగ్రి సమర్పించారు. అనం తరం ఆలయ ప్రధాన అర్చ కులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్ట మన్ను తీసుకుని రావడం జరిగిందని దేవస్థానం కార్య నిర్వహ ణాధికారి సూర్యనారాయణ తెలి పారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ,గంటేడ సింహాచలం నాయుడు , కుసుమూరు సాగర్ ,గౌరీశంకర్ పాత్రో , దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, పేడారపు పోలి రాజు, తదితరులు పాల్గొన్నా రు

ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

కొత్తవలస ఫిబ్రవరి19, మేజర్‌న్యూస్: రానున్న రోజుల్లో ఫ్యానుకు రెక్కలు వి రిచేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు సోమవారం మండల కేంద్రం, పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా. ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారు.ఎవరిది అభివృద్ధి పాలనో.. ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసని బూటకపు ప్రసంగాలు కాదు...దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలి అని సవాల్ విసిరారు ఎవరి పాలన స్వర్ణయుగమో...ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దామని రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేదుకు వైసీపీ నాయకులకు దమ్ముందా ప్రశ్నించారు. జగన్ సిద్ధం అని సభలు పెట్టిఅశుద్ధం మాటలు చెపుతున్నాడు.2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్‌అన్నారు. జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని అందుకే ఆయన ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు .10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడమా? రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదన్నారుఏ ఊరుకెళ్లినా వైసీపీ పాలనలోని 5 ఏళ్ల విధ్వంసం కనిపిస్తోంది.వందల కోట్లు ఖర్చు చేస్తూ....అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారు.జగన్ నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలని అన్నారు దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి గా మారిన జగన్ కు పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదన్నారు అన్ని వర్గాలను మోసం చేసి జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారు.సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హతే జగన్ రెడ్డికి లేదన్నారు సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్ రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ఫ్రస్ట్రేషన్ తో దాడులు ఎందుకు చేశారు అని ప్రశ్నించారు.టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశారని ఎస్.సి., ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించారన్నారు చంద్రబాబు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి, 1.50 లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా, అమరావతి, 16 లక్షల కోట్ల పెట్టుబడులు, 10 లక్షల ఉద్యోగాలు, పోలవరం గుర్తుకు వస్తాయన్నారు ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి, రైతుల సబ్సిడీల నిలిపివేసిన జగన్ కు అసలు రాయలసీమలో సభ పెట్టే అర్హతే లేదన్నారు ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టారు ,మండల పార్టీ ఉపాధ్యక్షులు యల్లపు సూరిబాబు, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, రాష్ట్ర అయ్యారక సమితి కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు లెంక శ్రీను,నక్కరాజు రాము,గుమ్మడి మహేష్, భీశెట్టి ప్రసాద్,తెలుగు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

గొందూరు మరియు కొత్త పాడేరు గ్రామాల్లో శంఖారావం

పాడేరు,ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్ : నారా లోకేష్ తలపెట్టిన శంఖ రావం కార్యక్రమనికి మద్దతుగా ఉమ్మడి జిల్లా తెదేపా అధికార ప్రతినిధి కొట్టగుల్లి.సుబ్బారావు అధ్యక్షతన పాడేరు మేజర్ పంచాయతీ పరిధి గోందురు, కొత్త పాడేరు గ్రామాల్లో శంఖరావం, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చైతన్యం పరుస్తూ ముందుకు పోతున్నారు.ఈ ప్రభుత్వం వల్ల గిరిజనులకు అన్యాయం జరుగుతుందని, ఈ ప్రభుత్వం వల్ల. జీవో నెంబర్ 3 అమల్లో లేనందున ఒ సి , బి సి , ఎస్ సి కులాలు వాళ్ళు మనతో పోటీ పడుతున్నారని, విటానింటిని అడిగామించలంటే తెదేపా ప్రభుత్వం రావాలి, చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చెయ్యాలన్నారుఅనంతరం మాజీ మణి కుమారి మాట్లాడుతూ... గిరిజన గ్రామాలు బాగుపడ్డాయి అంటే తెలుగుదేశం పార్టీ వల్ల అని గుర్తు చేశారు.తనహయాంలో గిరిజన గ్రామాలకి 2900 సింగిల్ లైన్ విద్యుత్ని తెచ్చామని, ప్రాథమిక స్కూల్లో మధ్యాహ్న భోజన పథకం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,1999,2003,2004 జీవో ప్రకారం మెగా డీఎస్సీ పోస్టులు గిరిజనులకు తీసిన ఘనత తెలుగుదేశం పార్టీకె దక్కుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ ఉషారాణి , మాజీ సర్పంచ్, వార్డ్ మెంబర్ రంజిత్ , వార్డ్ మెంబర్ మాజీ చిట్టిబాబు, వార్డ్ మెంబర్ వసంతకుమారి, ఆంజనేయ స్వామి సేవా సంఘం లక్ష్మణ్ , ఎస్ అప్పారావు , గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో మహిళలు యువకులు పాల్గొన్నారు.

నమస్తే కార్యక్రమాన్ని ప్రారంభించిన కమీషనర్

విజయనగరం టౌన్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రత, జీవన విధానం మెరుగుదలకు నమస్తే కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ యం. మల్లయ్య నాయుడు అన్నారు. ఈరోజు నమస్తే కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టిక్ క్లీనర్స్, వాహన యజమానులు, పనిచేసే సిబ్బందితో వారి యొక్క వివరాలను నమోదు చేసే ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ యం.మల్లయ్య నాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సెప్టిక్ క్లీనర్లు యజమానులు కార్మికులు ఆరోగ్య భద్రత పరిరక్షణ కోసం నమస్తే కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా తమ వివరాలను నమోదు చేసుకుని మరింత మెరుగైన జీవన విధానానికి బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి కొండపల్లి సాంబమూర్తి, పారిశుధ్య పర్యవేక్షకులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కు చెపుదాంకు 182 వినతులు

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరంబ్యూరో, ఫిబ్రవరి 19 , మేజర్‌న్యూస్: జగనన్నకు చెబుదాంలో వివిధ సమస్యలపై ప్రభుత్వ శాఖలకు ప్రజల నుంచి అందిన వినతుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ఆయా ప్రభుత్వ శాఖలు తమకు సంబంధించి ఆన్‌లైన్‌లో పంపిన వినతులను పరిశీలించి వాటిపై స్పందించాలన్నారు. కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సుమబాల, మురళీ కృష్ణ, , సి పి ఓ బాలాజీ , మెప్మ పి.డి సుధాకర్ రావు తో కలసి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 182 వినతులు అందాయి. రెవిన్యూ శాఖ సమస్యలపై 129 , డి.ఆర్.డి.ఏ. కు సంబంధించి 11, గ్రామ వార్డు సచివాలయాల శాఖకు 12, జిల్లా పంచాయతీ

విభాగానికి 07, గృహనిర్మాణ శాఖకు 07, జిల్లా ఆసుపత్రులకు సంబంధించి 03, ఏ.పి.విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించి 03 వినతులు, మున్సిపల్ శాఖకు 10 చొప్పున వినతులు అందాయి

పత్రికా విలేఖరిపై దాడిని ఖండించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

గరుగుబిల్లి, ఫిబ్రవరి19, మేజర్ న్యూస్: రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో రాష్ట్రాడు నియోజకవర్గంలో వైసీపీ ఏర్పాటు చేసిన సిద్ధం సభలో ఫోటోలు తీయడానికి వెళ్లిన ఆంధ్రజ్యోతి పత్రిక ఫోటోగ్రాఫర్ పై వైసీపీ నాయకులు దాడి చేయడం అమానుషమని మండల పత్రికా విలేకరులు సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయం అధికారులకు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా పత్రిక విలేకరులు బోను తిరు పతిరావు, బొంగు నారాయణ స్వామి, పక్కి సదాశివరావు, బోనెల పరుశు రాములు మాట్లాడుతూ విలేకరులపై దాడి చేయడం పత్రికా స్వేచ్ఛని హరింపచే యడమేనని వారు వైసీపీ నాయకులపై మండి మడ్డారు. గత నలభై సంవత్స రాల నుండి పత్రికా విలేఖ రులపై దాడి చేసిన సంఘట నలు ఎక్కడా లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కిలోమీటర్ల దూరం విలేఖరి శ్రీకృష్ణను ఈడ్చికెళ్లి ఇష్టాను సారంగా కొట్టడం దురదృ ష్టకరమని వారు మండి పడ్డారు. విలేఖరిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఈ సందర్భంగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మండ%శీ%గి కృష్ణకు వినతి పత్రమును అందజేశా రు

శ్రీ ఉమారామలింగేశ్వర స్వామివారి విగ్రహ ప్రతిష్ఠా

విజయనగరం టౌన్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్: విజయనగరం పట్టణంలోని బీసెంట్ స్కూల్ రోడ్ బుచ్చన్న కోనేరు జంక్షన్ వద్ద పునః నిర్మించిన శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర ఆలయంలో సోమవారం జరిగిన శ్రీశ్రీశ్రీ ఉమారామలింగేశ్వర స్వామివారి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవంలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్ గారు పాల్గొన్నారు. అంతకు ముందు జరిగిన జయాది హోమం, మండప పునఃపూజలు, గర్తన్యాసం,ధాతున్యాసం,బీజన్యాసం, పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విక్రమ్ గారు మాట్లాడుతూ ఉమారామలింగేశ్వర స్వామి ఆలయం పురాతనమైనదని, జీర్ణావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని ఏడాది కాలంలో పునఃరుద్ధరించి భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించడం అభినందనీయమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పె దేవాలయాలను పరిరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. అటువంటి బాధ్యతను ఆలయ కమిటీ అకుంఠిత దీక్షతో పూర్తి చేయడం ఎంతైనా ప్రసంశనీయమన్నారు. ఉమారామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు అక్కడకు చేరుకున్న యూత్ వింగ్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్ గారికి కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికి, స్వామి వారి దర్శనం చేయించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం భక్తుల కోసం కమిటి ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో బుచ్చన్నకోనేరు ఉమారామలింగేశ్వర ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువత, భక్తులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలుకు పెంచాలి

మండల దివ్యాంగుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు శ్రీను

రావికమతం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్: దివ్యంగుల పెన్షన్ 6వేలు రూపాయలు కు పెంచాలని మండల దివ్యాంగుల సంక్షేమ సంఘ సభ్యులు సోమవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల దివ్యాంగుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు గెంజి శ్రీను మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు ఆకాశన్నీ అంటుతున్న నేపథ్యంలో దివ్యాంగుల పెన్షన్ 6వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు అంత్యోదయ అన్న యోజన రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యము కల్పించాలని కోరారు. దివ్యాంగుల బ్యాక్ లాక్ పోస్టులు తక్షణం భర్తీ చేయాలన్నారు. ఇంటి స్థలంతో పాటు ఇల్లు కూడా నిర్మించి ఇవ్వాలని అయన డిమాండ్ చేశారు. ప్రతి మండల కేంద్రంలోనూ దివ్యాంగులకు సామాజిక భవనాలు ప్రభుత్వ నిర్మించి ఇవ్వాలని కోరారు. అంతకుముందు ఈ డిమాండ్లతో కూడిన ప్లే కార్డు లు చేత పట్టుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

22 నుండి శ్రీ క్షేత్రం లో అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు

విజయనగరం టౌన్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:ఈనెల 22వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ,ఉమాదేవి దంపతులు పేర్కొన్నారు .ఈరోజు ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవ ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 23వ తేదీ ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ ,అనంతరం,సాయంత్రం నాలుగు గంటలకు తిరువీధి , ఎదురుకోలు ఉత్సవం ,24వ తేదీ ఉదయం 9 గంటలకు 1008 తులసి మొక్కలతో శ్రీ బృందావన తులసి వనార్చన ,సాయంత్రం 6 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం ,25వ తేదీన ఐశ్వర్య శ్రీనివాస హవనం ,26వ తేదీ ఉదయం తిరుప్పావడ సేవ,సాయంత్రం గరుడోత్సవం,27వ తేదీ మహా పూర్ణాహుతి ,శ్రీ చక్ర స్నానం ,రాత్రి 8 గంటలకు ఏకాంత సేవ ఉంటాయని భక్తులందరూ స్వామివారిని దర్శించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో చార్టెడ్ అకౌంటెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

పెదబుడ్డిడిలోరామమందిర ప్రతిష్టమహోత్సవములు ప్రారంభం

గరుగుబిల్లి, ఫిబ్రవరి19, మేజర్ న్యూస్: జియ్యమ్మవలస మం డలం పెదబుడ్డిడి గ్రామంలో సోమవారం శ్రీరామ మందిరం పుణః ప్రతిష్ట మహోత్సవ ములు ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈమేరకు వీర ఘట్టకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగ కర్త ఎస్ వి ఎల్ ఎన్ శర్మ యాజి ఆధ్వర్యంలో రామ మందిర పున:ప్రతిష్ట మహోత్సవములు ప్రారంభమ య్యాయి. ఈసందర్భంగా ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పరిశుద్ధ ప్రాయశ్చిత్తం ,పంచగవ్యప్రాసన నవగ్రహ మండల మండపా రాధనలు, అర్చనలు ,అగ్ని ప్రతిష్టాపన, గ్రామ ప్రదక్షిణ, జలాధివాసం ,తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించా రు. శ్రీరామ మందిరం పున: ప్రతిష్ట మహోత్సవములు మూడు రోజులపాటు జరగను న్నాయని కమిటీ సభ్యులు తెలిపారు. రామ మందిర ప్రతిష్ట మహోత్సవములలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ ని స్వామివారి తీర్థ ప్రసాదము లు స్వీకరించాలని కోరారు

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు

- వాలంటీర్ల సేవలకు సలాం
- వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంభంగి

బొబ్బిలి, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: గ్రామ వాలంటీర్లు ప్రజలకు చేస్తున్న సేవలు అద్భుతం అని వారు చేస్తున్న సేవలకు సలాం అని బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. బొబ్బిలి పట్టణంలో గల కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతం లో టిడిపి ప్రభుత్వం జన్మభూమి కమిటీల ద్వారా చేసిన అవినీతిని అడ్డుకట్ట వేసి పారదర్శకంగా, అవినీతి రహితంగా ప్రజలకు వాలంటీర్లు సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల వద్దకే చేరువేర్చేందుకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ల వ్యవస్థను రూపొందించారని పేర్కొన్నారు. వాలంటీర్లు వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఇంటిని ప్రభుత్వానికి చేరువ చేసారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్ల ద్వారా తలుపు తట్టి లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని కొనియాడారు.అనంతరం వాలంటీర్లకు ఆయన చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేసి దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. అవార్డులు పొందిన వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీ, వేణుగోపాలనాయుడు, జడ్పీటీసీ సంకిలి శాంతకు మారి, వైస్ ఎంపీపీ అరసాడ శంకర్రావు, మండల పార్టీ,అధ్యక్షుడు ఉత్తరావల్లి అప్పలనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు బొమ్మి అప్పలనాయుడు, వంగపండు శ్రీరాములునాయుడు జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ భారీగా చేరికలు

- అలజంగి గ్రామానికి చెందిన సుమారు 500 కుటుంబాలు వైఎస్సార్ సీపీ లో చేరిక
- పార్టీ లో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే శంభంగి

బొబ్బిలి, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ అభివృద్ధి పాలనమెచ్చి ఎమ్మెల్యే శంబంగి సమక్షంలో 500 టిడిపి కుటుంబాలు వైయస్సార్సిపి తీర్థం పుచ్చుకున్నాయని ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు.ఈ మేరకు సోమవారం మండల లోని అలజంగి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ ని వీడి వైఎస్సార్ సీపీ లో భారీ ఊరేగింపు తో వైఎస్సార్ సీపీ లో ఎమ్మెల్యే శంభంగి సమక్షంలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి, కార్యక్రమాలకు టిడిపి నాయకులు,కార్యకర్తలు ఆకర్షితులై వైఎస్సార్సీపీ లో చేరుతున్నారని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. బొబ్బిలి మండలం అలజంగి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ వైసీపీ అధ్యక్షుడు పూడి చిన్న ఆధ్వర్యంలో సుమారు 500 కుటుంబాలు భారీ ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి విచ్చేసి బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు.వారికి ఎమ్మెల్యే శంబంగి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఉన్న ప్రజాబలాన్ని చూసి ఢీకొట్టడం ప్రతిపక్ష పార్టీలకు సాధ్యం కాక గుంపులుగా దాడికి సిద్ధమవుతున్నారని అన్నారు. సీఎం జగన్ గత ఐదేళ్లలో జన రంజకమైన పాలన అందించి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, దీంతో రానున్న ఎన్నికల్లో మరోసారి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఘనవిజయానికి కార్యకర్తలు సమిష్టిగా కృషిచేయాలని పిలుపునిచ్చారు.

పార్టీలో చేరిన వ్యక్తులు వివరాలు:

యజ్జల అన్నపూర్ణమ్మ-12వ వార్డ్ మాజీ మెంబర్, సంకిలి లక్ష్మి,అలమండ అన్నమ్మ, సంకిలి మరియమ్మ, యజ్జల పైడితల్లి, చింతాడ ఉజ్వల్, యజ్జల శిరీష, కోటిపల్లి ఇందిరా, యర్రారపు సునీత, యజ్జల గౌరమ్మ, యర్రారపు లక్ష్మి-13 వ వార్డు మెంబర్, గుజ్జల గంగమ్మ, అరసాడ చిన్నమ్మి, యజ్జల కమలమ్మ.యరారపు జీవమ్మ, బోనేల పైడమ్మ, యర్రారపు అప్పయ్య,యర్రారపు అప్పారావు, యర్రారపు చిన్ని, చింతాడ మేరమ్మ - 7వ వార్డు మెంబర్, చింతాడ ఆనంద్, పిట్టల చిన్నమ్మ 5వ వార్డు, యారారపు సువర్ణ, పెంకి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి శంబంగి లక్ష్మీ, వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, జడ్పీటీసీ సంకిలి శాంత కుమారి, పార్టీ అధ్యక్షులు చోడిగంజి రమేష్ నాయుడు, ఉత్తరవల్లి అప్పలనాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు తూముల భాస్కర రావు, జేసిఎస్ కన్వీనర్లు రేజేటి ఈశ్వరరావు, తమ్మిరెడ్డి దామోదర్, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శౌర్యానికి ప్రతీక ఛత్రపతి శివాజీ: సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ

చీపురుపల్లి, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: శౌర్యానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం ఆవరణలో ఆశయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి సోమవారం జరిగింది. ఈ కార్యక్ర మంలో రమణ మాట్లాడుతూ శివాజీ భారతదేశాన మరా ఠా సామ్రాజ్యా న్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించాడని తెలిపారు. నేటి తరం విద్యార్థులకు యువత శివాజీ గురించి తెలియాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్ర మం ఏర్పాటు చేసామాని తెలిపారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ సభ్యులు రమణ, వేంకటేష్, రాంబాబు, ఆర్మీ జవాన్ దుర్గా, యువత పాల్గొన్నారు.

శాసన సభ్యుడిగా ఒక్క అవకాశం : కిమిడి

చీపురుపల్లి, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: చీపురుపల్లి శాసన సభ్యునిగా ప్రజలు అవకాశం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జి కిమిడి నాగార్జున అన్నారు. పట్టణంలోని వంగపల్లి పేట గ్రామంలో బాబు సూపర్ సిక్స్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ ప్రకటించిన మ్యానిఫెస్టోని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ 18 నుండి 59 ఏళ్ల వయసు గల మహిళలకు ప్రతి నెల రూ.1500 ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఏడాది కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలకు జిల్లాలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. చదువుకున్న ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15000 తల్లి కి వందనం ద్వారా ఇస్తామన్నారు. నిరుద్యోగ యువతకు ప్రతి నెల రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం రైతులకు అన్న దాత పథకం ద్వారా రూ.20000 లబ్ధి చేకూర్చడం ద్వారా రైతులను ఆదుకోవ డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విసినిగిరి శ్రీని వాస రావు, టీడీపీ నాయకులు రౌతు కామునాయుడు, ముల్లు రమణ, గవిడి నాగరాజు, రౌతు నారాయణ రావు, వెంపడాపు లక్ష్మి నాయుడు, రెల్లి మహేష్, గిరడ బాగి నాయుడు, ఇల్లాపు ఆదిబాబు, వెంపడాపు శాంతారావు, రెల్లి ఆదినారాయణ, రెల్లి రాము, రెల్లి తాతారావు, లింగాల అప్పారావు, వెంపడాపు సత్యనారాయణ, రేగిడి మహేష్, సబ్బి సోనియా, రెడ్డి లక్ష్మణరావు, పిన్నింటి దుర్గారావు పాల్గొన్నారు.

ఇప్పుడు నడుస్తున్నది ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ

బదిలీ అయిన వీడ్కోల ఆత్మీయ సభలో సిఐ వెంకటేశ్వరరావు వెల్లడి

పూసపాటిరేగ, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: గత కొన్ని ఏళ్ల కిందట వెనక్కి చూస్తే పోలీసుల వ్యవస్థపై భయభ్రాంతులకు గురయ్యే వారిని ఇప్పుడు నడుస్తు న్నది మాత్రం ఫ్రెండ్ పోలీస్ వ్యవస్థగా ఉందని భోగాపురం సిఐ వెంకటేశ్వరరావు అన్నారు. పూసపాటి రాక పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై విజయనగరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా వెళ్లిన నరేష్ కు, ఇదే పోలీస్ స్టేషన్ నుంచి ఎస్ఐ గా పని చేసిన బాలకృష్ణ పదోన్నతి పై సాలూరు గ్రామీణ సి ఐ గా బదిలీ కావడంతో ప్రత్యేక ఆత్మీయ సమావేశం పూసపాటిరేగ పోలీస్ స్టేషన్ లో ఆదివా రం రాత్రి జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భోగాపురం సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల కిందట పోలీసు వ్యవస్థ అంటేనే భయభ్రాంతులకు గురయ్యావారని, క్రమేనా సాంకేతిక పరిజ్ఞానం అందుబా టులోకి వచ్చేక పోలీసు వ్యవస్థ ఫ్రెండ్లీ పోలీస్‌గా మారిపోయిందని వెంకటేశ్వ రరావు అన్నారు. ప్రజలతో మమేకమవుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారిని సమస్యలను పరిష్కరిస్తే వచ్చిన బాధితులకు సంతోషం వ్యక్తం చేస్తారన్నారు. చట్టానికి లోబడి ప్రజలకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం పోలీసు వ్యవస్థపై ఉందన్నారు. బదిలీపై వెళ్లిన నరేష్, బాలకృష్ణ కూడా ఆత్మీయ సమావేశంలో తమ అనుభవాలతో పాటు పోలీస్ స్టేషన్ కు అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం ఇరువురికి సీఐ వెంకటేశ్వరరావు తో పాటు పార్టీల నాయకులు మహంతి శివ, పిన్నింటి ఎల్లం నాయుడు, సూర్యనారాయణ మూర్తి రాజు, ఎస్సై సన్యాసినాయుడు వారి సిబ్బంది ఘనంగా దుస్సాలోలతో పాటు పూలమాలతో సత్కరించారు.

సూర్య విజయనగరం

జీతాల కోసం గ్రీన్ అంబాసిడర్లు ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా

బాడంగి, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: బాడంగి ఎంపీడీవో ఆఫీస్ దగ్గర గ్రీన్ అంబాసిడర్ బకాయి ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సిఐటియు నాయకులు ఏ సురేష్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు ఈ సందర్భంగా సురేష్, గ్రీన్ అంబాసిడర్‌లు మాట్లాడుతూఈనెల 22వ తేదీ కు గ్రీన్ అంబా సిడర్లు జీతాలు చెల్లించకపోతే గ్రీన్ అంబాసిడర్ల అనుబంధం సిఐటియు ఆధ్వ ర్యంలో ఎంపీడీవో ఆఫీస్ కి తాళాలు వేస్తామని సిఐటియు జిల్లా నాయకులు ఏ.సురేష్ అన్నారు ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు గ్రీన్ అంబాసి డర్ జీతాలు బకాయి ఉన్నాయి బకాయి ఉన్న జీతాలు సమస్య పరిష్కారం చేయా లని సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ధర్నా చేస్తే గ్రీన్ అంబాసి డర్లకు సమస్య పరిష్కారం చేయవలసిన ఎంపీడీవో మరియు ఈవోపిఆర్డి అధికా రులు రాకుండా స్థానిక బాడంగి మండలం జడ్పిటిసి పెద్దింటిరామారావు వచ్చి సమస్యలు పరిష్కారం కోసం ధర్నా చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ పైన దుర్భాష లాడటం సరైన పద్ధతి కాదని వారిని భయభ్రాంతులకు గురి చేయడం మంచిది కాదని జీతాలు లేక అప్పుచేసి కుటుంబాన్ని పోషించుకుంటున్న గ్రీన్ అంబాసిడ ర్ల సమస్య పరిష్కారం చేయకుండా స్థానిక ప్రజా ప్రతినిధి అయ్యి ఉండి గ్రీన్ అంబాసిడర్లను తిట్టడం దుర్భరస్తులాడం సరైన పద్ధతి కాదని సీఐటీయూ నాయకు లు ఏ.సురేష్ అన్నారు జిల్లా పరిషత్ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే తక్షణం స్పందించి గ్రామాలను శుభ్రం చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ పైన దుర్భాషలాడిన బాడంగి జడ్పిటిసి పైన చర్యలు తీసుకోవాలని సీఐటీయూగా కోరుతున్నాం లేనియెడల ఆందోళన చేస్తామని ఆయన అన్నారు.

మిమ్స్ ఉద్యోగులు తొలగింపు అన్యాయం

సిఐటియు జిల్లా నాయకులు ఏ సురేష్

బాడంగి, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: నెల్లిమర్లలో మిమ్స్ ఉద్యోగులను తొలగిం చడం అన్యాయమని సీఐటీయూ జిల్లా నాయకులు ఏ.సురేష్ అన్నారు. సోమవా రం సిఐటియు జిల్లా నాయకులు ఏ సురేష్ ఆధ్వర్యంలోమిమ్స్ ఉద్యోగులకు మద్ద తుగా బాడంగి మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ వేతనాలు పెంచాలని మిమ్స్ ఉద్యోగులు పోరాటం చేస్తే యా జమాన్యం కక్షసాధింపు చర్యలకు పాల్పడడం అన్యాయమన్నారు. క్రమశిక్షణ చర్య లు పేరుతో ఇద్దరు ఉద్యోగులనుసస్పెండ్ చేసి తొలగించండం దుర్మార్గపు చర్యని ఆయన ఖండించారు. డ్యూటీ సమయంలో ఉద్యోగులను వేధించడం సరికాద న్నారు. రెండేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులు, కార్మికులను రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్యాయంగా తొలగించిన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, వేతన ఒప్పందం చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

సూర్య పార్వతీపురం

జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సేవలు మిన్న

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డివిజి

పార్వతీపురం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: పార్వతిపురం మన్యం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని ముఖ్యంగా నవజాత శిశు కేంద్రాలలో చిన్నారుల పట్ల వైద్యాధికారులు తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ ఆనందదాయకమని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ డివిజి శంకర్రావు సంతృప్తిని వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం కేంద్ర ఆస్పత్రి అకస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతూ వారి ఇబ్బందులు ఆసుపత్రిలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. అలాగే రోగులకు అందిస్తున్న మందులు ఆహారం స్వయంగా చూసి తెలుసుకున్నారు. స్వతహాగా వైద్యాధి కారి అయినందున గోపి కేర్షీట్లను పరిశీలించి సంబంధిత రోగులను వివరాలను అడిగి వండుతున్న సేవలపై సంతృప్తిని వ్యక్తం చేయడం కనిపించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ వాగ్దేవితో మాట్లాడుతూ ఆసుపత్రి పరిధిలో ఉన్న సిబ్బంది వైద్యాధికారులు డిపార్ట్మెంటల్ అధికారులు వివరాలను అడిగి తెలుసుకున్నారు అలాగే ముఖ్యంగా రోగులకు వైద్యుల నుండి మందులు ఇతరత్రా సంబంధిత అంశాలతో పాటు ఆత్మీయత కూడా అందించాలని సూచించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య రంగాల అభివృద్ధి కోసం ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల అభివృద్ధి తోపాటు నూతన ఆసుపత్రుల నిర్మాణాలు శరవేగం పొందుకుంటున్నా యని గుర్తు చేశారు. ప్రభుత్వ విధానాలు ఆలోచన ప్రజలకు పూర్తిస్థాయిలో అందా లంటే సం బంధిత అధికారుల చెత్తశుద్ధి అవసరమని మరింత ముఖ్యంగా వైద్య రంగంలో వై ద్యాధికారుల పాత్ర కీలకమని అన్నారు. తో పాటు జిల్లా గిరిజన సంక్షే మ అధికారి రుక్మాంగధరరావు ఏటీడబ్ల్యూవో శ్రీనివాసరావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం వినతలు పరిష్కారం కావాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

పార్వతీపురం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: ఎన్నో ఆశలతో వెయ్య ప్రయాసాలకు వాచి ఫిర్యాదుదారులు జిల్లా కేంద్రానికి వచ్చి తమ సమస్యలను ఏకరు పెట్టుకుంటారని వాటి పరిష్కారం పట్ల సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో సకాలంలో పరిష్కారం అయ్యే విధంగా ముందుకు పోవాలని అప్పుడే అర్జీదారుల సంతృప్తికి కారణం అవుతామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. సోమవారం డాక్టర్ సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమాన్ని జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ శ్రీ విష్ణు చరణ్ ఇన్చార్జ్ డిఆర్ఓ జి కేశవరావు నాయుడు ఆర్డీవో హేమలతలతో కలిసి చేపట్టారు. గ్రీవెన్స్కు 167 వినతులు రాగా సంబంధిత అధికారులకు కలెక్టర్ రిఫర్ చేస్తూ ప్రత్యేక ఆదేశాలను జారీ చేశారు. వినతుల్లో ముఖ్యంగా కొమరాడ మండలం కుంతీస్ గ్రామానికి రామాలయ నిర్మాణానికి అనుమతులతో పాటు ఆర్థిక సహకారం ప్రభుత్వం నుండి అందాల చూడాలని ఆ గ్రామ సర్పంచ్ పెంటయ్య గ్రామస్తులు కోరారు. బలిజిపేట మండలం నారాయణుడు వలస ఎస్సీ కుటుంబాలు గతంలో తమ కుటుంబాలకు నివాసం నిమిత్తం స్థలం మంజూరు చేసిందని మంజూరు చేసిన స్థలంలో ఆక్రమణదారులు చేరి కబ్జా చేశారని మరలా ఆయా కుటుంబాల నివాసానికి స్థలం ఇప్పించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఏఎన్ఎం పోస్టులను భర్తీ చేయాలని అలాగే దోమల బారిన పడి విద్యార్థులు ఇబ్బంది పడకుండా మెస్సులు బిగించాలని దోమతెరలు ఇప్పించాలని ఎస్ఎఫ్ఐ తరపున నాయకులు కోరారు. గ్రీవెన్స్ లో సామాజిక అవసరాలతో పాటు వ్యక్తిగత వినతులు వచ్చాయి ముఖ్యం గా రెవెన్యూ పరమైన సమస్యలు పింఛన్లు పాసుబుక్కుల ఇటీవల జరిపిన రీ సర్వేలో లోటుపాట్లను సవరించేందుకు వినతులందడం కనిపించింది. ఈ కార్యక్ర మంలో జిల్లా వైద్యాధిశాఖ అధికారి బి జగన్నాథం పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ విద్యాశాఖ అధికారి పగడాలమ్మ బీసీ వెల్ఫేర్ ఎస్ కృష్ణ జలయా జమాన్య పిడి రామచంద్రరావు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి

పాలకొండ, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: అనంతపురం జిల్లాలో జర్నలిస్టులపై జరిగిన దాడులను ఖండిస్తూ జర్నలిస్టు సంఘాలు తీవ్రస్థాయిలో మండిపడు తున్నాయి ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా, రాప్తాడు లో సిద్ధం బహిరంగ సభలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై జరిగిన దాడిని ఖండిస్తూ పాలకొండ నియోజకవర్గంలో జర్నలిస్టులు నిరసన చేపట్టారు పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా వైసీపీ నాయకు లు చేసిన దాడి అమానుషమని దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసు కోవాల ని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాల యం వద్ద నిరసన తెలిపారు అనం తరం పాలకొండ తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చి జర్నలిస్టులపై దా డులు ఖండించాలంటూ నినాదాలు చేసి తమ నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్ర మంలో పాలకొండ ప్రాంతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడొద్దు

ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

పాలకొండ, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: ఇంటి పేరు కులనిర్ధారణకు కొలమా నం కాదని, ఈ విషయాన్ని తెదేపా నాయకులు నిమ్మక జయకృష్ణ తెలుసుకోవా లని, అసలు గిరిజన తెగల చరిత్ర తెలియకుండా అజ్ఞానంతో ఆయన మాట్లాడుతు న్నారని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి పేర్కొన్నారు. సోమవారం ఆమె నివాసగృ హంలో స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. రాజ్యాంగం పట్ల కనీస అవగాహన లేకపో వడం సిగ్గు చేటు అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 366(25) మరియు 342 గిరిజన తెగల గుర్చి నిర్వచించారని జయకృష్ణ ఈ విషయంపై అవగాహన కల్పిం చుకోవాలన్నారు. గజపతులు రాజులు బొండ, సవర తిరుగుబాటునందు బ్రిటిష ర్స్‌పై పోరాటాన్ని గుర్తించి కొన్ని గిరిజన కుటుంబాలకు ప్రత్యేక బిరుదులు విశ్వాస రాయి, కీర్తిరాయి, గుండేల వంటి బిరుదుల ఇచ్చారని, అవి ఇంటి పేర్లగా కొనసాగుతున్నాయన్నారు. చరిత్ర తెలుసుకోకుండా ఆరోపణలు చేస్తే... సహించేది లేదన్నారు. గిరిజన సమాజం తగిన బుద్ధి చెబుతుందన్నారు. మీ బంధువుల్లో కూడా కొంత మంది ఇంటి పేరుతో ఈ బిరుదుల్లో ఉన్న కీర్తిరాయి ఇంటి పేరు ఉందని, వాళ్లు కూడా గిరిజనులు కాదా అని విశ్వాసరాయి కళావతి పిన్ని తల్లి విశ్వాసరాయి విమల ప్రశ్నించారు. గిరిజన తెగలు గురించి పూర్తిగా అవగాహన లేని తెదేపా ఇన్‌చార్జ్‌గా కొనసాగటం గిరిజనులు దౌర్భగ్యమన్నారు. వండువ గ్రామంలో చెరువు కబ్జా చేశారని ప్రచారం చేస్తున్నారని, అందులో అంతా అవాస్తవముందన్నారు. కావాలంటే.. ఎటువంటి విచారణకు నేను సిద్ధమన్నారు. రాజకీయ విమర్శలకు విలువ ఉంటుంది.. వ్యక్తిగత విమర్శలతో వ్యక్తిత్వాన్ని పాడు చేసుకోవద్దు అని హితవు పలికారు. అనంతరం గిరిజన సంఘ నాయకులు పలుఖ ర్లతో మాట్లాడుతూ జాతిని అవమానించే ఎటువంటి ప్రకటనలు కాని, విమర్శలు కాని చేస్తే ఊరుకొనేది లేదని వారిపై కుల సంఘాల పెద్దలతో చర్యలు శ్రీకారం చూడతామన్నారు. ముఖ్యంగా ఎస్టీల్లో ఈ ప్రాంతంలో సవర, జాతపు అనే రెండు పెద్ద తెగలు ఉన్నాయని, బ్రిటిష్ కాలం నుంచి కొంత మంది దొరలు కుటుం బాలకు విశ్వాసరాయి, కీర్తిరాయి, గుండేల వంటి బిరుదుల వచ్చాయని, వీటిని గమనించాలన్నారు. ఇకపై జాతి వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకొనేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ హిమరిక మోహనరావు, సీతం పేట ఎంపీపీ సవర ఆదినారాయణ, జెడ్పీసీ ప్రతినిధి, సోములు పాల్గొన్నారు.

తోటపల్లి కాలువాల ద్వారా దాహాలు తీర్చడానికి త్రాగునీరు విడుదల చేయాలి

పాలకొండ, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: తోటపల్లి ఎడమ ప్రధాన కాలువ ఆధు నీకరణ పనులు పేరుతో కాలయాపన జరుగుతుంది సకాలంలో పనులు ప్రారం భించి పూర్తి చేయకపో వడంతో కాలువల ఆధునీక రణ పను ల వ్యయం పెరిగిపో తుంద ని, అదే సందర్భంలో కాలువ పరిధిలో ఉన్న మూగజీవాలు, ప్రజల దాహాలు తీర్చ డానికి ఆధునీకరణ పనులు పేరు చెప్పి ప్రజలకు ఇబ్బందులకు చేస్తున్నారని తక్షణమే విచారించి చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధా న కార్యదర్శి బుడితి అప్పలనాయుడు జిల్లా కలెక్టర్ విజ్ఞాపన పత్రం ఇచ్చారు. అలాగని ఆధునీకరణ పనులు కూడా అంతగా చేయలేదని కావున సంబంధిత జల వనరుల శాఖ అధికారులతో మాట్లాడి నీరు విడుదల చేసి దాహా లు తీర్చాలని రైతుల,ప్రజలు కోర్కెను కలెక్టర్ గారి దృష్టికి దృష్టి తీసుకురావడం జరిగింది. ఏడాది వాసవి ఎండలు తీవ్రత ఉధృతంగా ఉంటుందని వడగాలుల బారిన పడకుండా ఈ ప్రాంత ప్రజలను కాపాడాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

కేజీహెచ్‌లో ఆధునిక వసతులతో మరొక పిల్లల వార్డు

కేజీహెచ్ సందర్శనలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: కింగ్ జార్జి ఆసుపత్రిలో ఆధునిక వసతులతో మరొక ఐసీయూ పిల్లల వార్డును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇప్పటికే అక్కడ వార్డు కన్వర్షన్ పనులు చేపట్టింది. ఆయా పనులను పరిశీలించేందుకు వెళ్లిన జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున అధికారులు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. నవజాత శిశు అత్యవసర వైద్య విభాగంలో చేపట్టిన పునఃనిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ఆధునిక మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కెజిహెచ్ ఆసుపత్రిలో చేపడుతున్న నవజాత శిశు అత్యవసర వైద్య విభాగం పునఃనిర్మాణ పనులు, పిల్లల వార్డు, పరిసర ప్రాంతాలతో పాటు తాగునీరు తదితర ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు.నవజాత శిశు అత్యవసర వైద్య విభాగం వార్డును ఐసీయూ వార్డుగా కన్వర్షన్ చేయటంలో భాగంగా చేపడుతున్న నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా పనులు చేపట్టాలన్నారు. ఈ వార్డుతో పాటు పిల్లల వార్డుకు అవసరమైన అన్ని వైద్య పరికరాలను సిద్ధం చేయాలని, అవసరమైతే మరిన్ని నిధులను వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా విభాగాల్లో ఎటువంటి లోటుపాట్లు ఉండరాదని,తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులతో పాటు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలని వైద్యులకు సూచించారు.

చిన్నారికి అవసరమైన వైద్యాన్ని అందిస్తాం : జిల్లా కలెక్టర్

కేజీహెచ్ సందర్శనలో భాగంగా అక్కడ ఉన్న రోగులతో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున మాట్లాడారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యం, వసతులపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చింతపల్లి మండలం లంబసింగి గ్రామానికి చెందిన మారిన సత్యవతి తన ఏడాది కుమార్తె అయిన గౌరీశ్రీకి పుట్టుకతోనే కాళ్ళు, చేతులు లేవని తన బిడ్డను ఆదుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన చిన్నారికి అవసరమైన పూర్తి వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. అశోక్ కుమార్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. బుచ్చి రాజు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ డీఏ నాయుడు, ఇతర విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు

జేకేసికు హెచ్‌ఓడిలు తప్పక హాజరుకావాలి

పెండింగ్, రీఓపెన్ అర్జీలపై దృష్టి సారించాలి - ఏజేకేసికి 140 వినతులు: జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున



విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం (జెకెసి) కార్యక్రమానికి జిల్లాలోని హెచ్.ఓ.డిలు (శాఖాధిపతులు) తప్పని సరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున స్పష్టం చేశారు. ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైన, దిగువ స్థాయి సిబ్బందిని పంపినా సంబంధిత శాఖాధిపతులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం ఉదయం జెకెసి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, డి.ఎల్.డి.ఓ, పోలీస్, జీవిఎంసి అధికారులు భాగస్వాములై జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారుఈ కార్యక్రమానికి 140 అర్జీలు అందగా, అందులో 67 వినతులు జీవిఎంసి, 17 వినతులు పోలీస్ శాఖవి కాగా, 56 వినతులు ఇతర శాఖలవి ఉన్నాయిప్రజల నుంచి వినతులను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నకార్యక్రమం జగనన్నకు చెబుదాం అని అన్నారు. ఇందులో వచ్చిన వినతులపై జిల్లా శాఖాధిపతులు నిబద్ధతతో పని చేసి పరిష్కరించాలని సూచించారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, అలాగే పెండింగ్ అర్జీలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజా సమస్యలకు సరైన పరిష్కారం చూపనందునే అర్జీలు రీఓపెన్ అవుతున్నాయని, అటువంటి వాటిపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని, రీఓపెన్, పెండింగ్ అర్జీలు ఇకపై పునరావృతం కారాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

హెచ్‌ఓడిలు తప్పక హాజరుకావాల్సిందే

జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి హెచ్‌ఓడిలు తప్పక హాజరుకావాల్సిందేనని కలెక్టర్ తేల్చిచెప్పారు. సోమవారం నిర్వహించిన జెకెసికి కొందరు శాఖాధిపతులు హాజరుకాకుండా దిగువ స్థాయి సిబ్బందిని పంపడం పట్ల కలెక్టర్ మండిపడ్డారు. ఇకపై శాఖాధిపతులు హాజరుకాకుండా ఇతర సిబ్బందిని పంపినా, శాఖాధిపతులు గైర్హాజరైన ఆయా శాఖాధిపతులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరికలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితిల్లో, ఇతర పర్యటనల సమయాల్లో జిల్లా కలెక్టర్ ముందస్తు అనుమతితో మాత్రమే శాఖాధిపతులకు మినహాయింపు ఉంటుందని కలెక్టర్ వివరించారుఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, డి.ఎల్.డి.ఓ ఆర్. పూర్ణిమాదేవి, పోలీస్, జీవిఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు

విమ్స్ ఆసుపత్రి లో వైసిపి నాయకుని పరామర్శించిన అక్కరమాని వెంకట్రావు

ఆరిలోవ, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్ : విమ్స్ హాస్పిటల్ లో వైసిపి సీనియర్ నాయకులు మణ్యాల రమణ ని పరువురిని పరామర్శించిన విశాఖ తూర్పు నియోజకవర్గం వైకాపా సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు.

విజయసాయి కబ్జాలో భీమిలి సాగర తీరం

ప్రభుత్వ స్థలాలు, కొండలు, గుట్టలు అయిపోయాయి, ఇక సాగరతీరంలో కబ్జా

-విజయసాయి కుటుంబానికి చెందిన అవ్యాన్ రియల్టీ పేరిట భీమిలి సీఆర్‌జడ్ పరిధిలో అక్రమ కట్టడాలు

: జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్



విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్రా ఇన్చార్జి పదవి నుంచి తప్పుకొన్న తరువాత కూడా వైఎస్సార్ కాంగ్రెస్ రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి అక్రమాలు ఉత్తరాధ్రాలో ఆగడం లేదు. ఇప్పటికే దసపల్లా హిల్స్ , సి బి సి ఎన్ సీ భూములు వంటి వాటిన్నింటినో తన కబంధ హస్తాల్లో పెట్టుకొన్న ఆయన తాజాగా విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం టౌన్ సర్వే నెం.1516, 1517, 1519,1523లలోని మూడున్నర ఎకరాలకుపైగా సముద్ర తీర ప్రాంతాన్ని తన కుటుంబానికి చెందిన అవియాన్ రియల్టీ పేరిట హస్తగతం చేసుకొని అక్రమ నిర్మాణాలు ప్రారంభించారని జనసేన పార్టీ కార్పొరేటర్ మూర్తి యాదవ్ ఆరోపించారు. జీవీఎంసీ, 3వ వార్డు పరిధిలోకి వచ్చే ఈ సముద్ర తీం ప్రాంతంలో కోస్తా నియంత్రణ మండలి (సీ ఆర్ జడ్) నోటిఫికేషన్ ను ఆంధ్ర ప్రదేశ్ హై కోర్ట్ ఆదేశాలను ఉల్లంఘిస్తు సముద్ర తీరప్రాంతంలో శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలను విజయసాయి అనుచరులు ప్రారంభించారు. సీ ఆర్ జడ్ పరిధిలో నిర్మాణాలు హై కోర్ట్ ఆదేశాలకు విరుద్ధం అని, ఫిర్యాదులు అందినా అధికారులు విజయసాయి వత్తిడికి లొంగి చర్యలకు దిగడం లేదని జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ వివరించారు. కోస్తా నియంత్రణ మండలి పరిధిలో వచ్చే సముద్ర తీరం నుంచి500 మీటర్ల వరకూ కేంద్ర అటవీ పర్యవరణ మంత్రిత్వ శాఖ, కోస్టల్ జోన్ మేనేజిమెంట్ అధారిటీ లనుంచి అనుమతులు పొందకుండా సముద్ర తీరప్రాం తంలో ఎటువంటి శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలు చేయకూడదు. విశాఖలో జిల్లా కలెక్టర్ తో పాటు, వీఎం ఆర్ డీ ఏ, జీవీఎంసీ కోస్తా తీర ప్రాంతాన్ని పరిరక్షించాలి. ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలి, మిగిలిన వాటిపై జులుం చేసే అధికారులు ఇక్కడ మాత్రం స్పందించడంలేదు.జిల్లా కలెక్టర్ మల్లికార్జున వీ ఎం ఆర్ డీ ఏ చైర్మన్ అయినప్పటికీ చర్యలు లేకపోవడం తో అధికారులు కుమ్మక్కైయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.తీరప్రాంత క్రమబద్ధీకరణ మండలి (సి.ర్.జెడ్)-2011నోటిఫికేషన్ ప్రకారం సి.ఆర్.జెడ్ జోన్-1 పరిధిలో ఇసుకు తెన్నులతో సహజసిద్ధంగా ఏర్పడి ఉన్న అభివృద్ధి నిషేధంపబడిన ప్రదేశాల క్రిందకు వస్తుంది. సి.ఆర్.జెడ్ జోన్-1 పరిధిలో అభివృద్ధి నిషేధంపబడిన ప్రదేశాలలో ఇసుక తిన్నెలను కూడా కదిలించకూడదు. ఎటువంటి కాంక్రీట్ కట్టడాలను నిర్మించకూడదు. అయితే, విచిత్రంగా విజయసాయి గ్యాంగ్ అందరినీ షాక్ కు గురిచేస్తూ సముద్ర మట్టానికి కేవలం 30 గజాల దూరంలో కాంక్రీట్ తో శాశ్విత గోడను నిర్మించింది. ఇసుక తిన్నెలను జేసీబీలతో అక్కడ నుంచి తొలగించిందిసముద్ర తీరప్రాంతంలో సహజ సిద్ధంగా ఏర్పడిన సముద్ర ఇసుక తిన్నులలో అయన లేక తీరప్రాంత క్రమబద్ధీకరణ మండలి (సి.ర్.జెడ్) పరిధిలో ప్రభుత్వం సంస్థ అయన లేక ప్రవేట్ వ్యక్తులైన ఏ విధమైన శాశ్వత కట్టడాలు గాని లేక తాత్కాలిక కట్టడాలు గాని నిర్మిస్తున్నట్లుయితే వాటి సంబదించిన పర్యావరణ శాఖల నుండి ముందుగా అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలిని ఆంధ్రప్రదేశ్ హై కోర్టు స్పష్టంగా అదేశాలు జారీ చేసింది. అక్కడ సముద్ర తీరప్రాంతంలో శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలు చేస్తున్నవి పూర్తిగా చట్టా ఉల్లంఘణ కిందకు వస్తున్నదంటూ అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందిచక పోవడం గమనార్హం.

గతంలో ఎందుకు తొలగించారు, ఇప్పుడు ఎందుకు ఎలా కడుతున్నారు..

విజయసాయి ఉత్తరాంధ్రా జిల్లాల వైఎస్సార్ కాంగ్రెస్ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన కొద్ది నెలలకే తెన్నేటి పార్క్ నుంచి భీమిలి వరకూ సాగర తీరంలో వున్న సీ ఆర్ జడ్ ఉల్లంఘనలన్నింటినీ తొలగించారు.శాశ్విత కట్టడాలను కూల్చివేశారు. జోడుగుళ్ల పాలెం ఎదురుగా ఉన్నస్థలంలో కాంపౌండ్ వాల్,రుషికొండలో మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు స్థలాలకు చెందిన ప్రహరీ గోడలు, కాశీ విశ్వనాధ్ కు చెందిన గో కార్టింగ్ క్రీడా ప్రాంగణం, భీమిలికి సమీపంలోని సీ హార్స్ రెస్టారెంట్ వంటివెన్నో కూల్చివేసిన వాటి జాబితాలో వున్నాయి. సీ ఆర్ జడ్ ఉల్లంఘనల కారణంగా వీటిని కూల్చివేసినట్లు అధికారులు అప్పట్లో గొప్పగా ప్రకటించారు. ఈ కూల్చివేతల తరువాత ఇందులో బాధితులు పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ లో చేరారు. గంగరాజు కుటుంబం, కాశీ విశ్వనాధ్ తదితరులు అలానే చేరారు. విచిత్రంగా ఆ తరువాత అధికారులకు ఉల్లంఘనలు కనిపించలేదు. తాము కొట్టేసిన సీ హార్స్ బార్ ఆ తరువాత అదే స్థలంతో తిరిగి కట్టారు. అయినా అధికారులకు అది ఉల్లంఘన అనిపించకపోవడం గమనార్హం. అనుమతుల కోసం ఎన్నో దరఖాస్తులు, అనుమతులే లేకుండా విజయసాయి బరితెగింపు.తమకు వారసత్వంగా వచ్చిన పట్టా భూములు, శాశ్వత హక్కు భూములు సీ ఆర్ జడ్ పరిధిలోవున్నందున కట్టడాలకు , కార్యకలాపాలకు అనుమతులు ఇవ్వండంటూ విశాఖలో ఎందరో దరఖాస్తులు చేశారు. వారు అనుమతుల కోసం సంబంధిత కార్యాలయాల చట్టూ తిరుగుతున్నారు. ఇలా దరఖాస్తు చేయడం, అనుమతి పొందడం వంటిని పార్లమెంటులో అవార్డు అందుకొన్న విజయసాయికి నచ్చలేదని మూర్తియాదవ్ పేర్కొన్నారు. రాజ్యసభలో పార్టీ నేత అయి వుండి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సీ ఆర్ జడ్ నిబంధనలకు విరుద్ధంగా తన కుటుంబీకుల స్థలంలో పనులు చేయిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి 3వ వార్డులో సముద్ర తీరప్రాంతంలో జరుగుతున్న శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలు పనులు నిలిపి వేయాలని కోరుతున్నామని మూర్తి యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కి, జీవీఎంసీ కమీషనర్‌కి వినతి పత్రం అందజేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో పోతు వెంకట ప్రసాద్, రూప, బంటు రవి పాల్గొన్నారు.

ఆకర్షణీయం విశాఖ మ్యూజియం

నిర్వహణను పటిష్టంగా చేయండి : జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: మహావిశాఖ నగరంలో ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న విశాఖ మ్యూజియం ను మరింత పటిష్టంగా నిర్వహించాలని జీవీఎంసీ అధికారులను జివిఎంసి కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ తో కలసి విశాఖ మ్యూజియం ను సందర్శించి పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ, విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా జరుగుచున్న మిలాన్ 2024 కార్యక్రమాలకు వివిధ దేశాల ప్రతినిధులు విశాఖ నగరానికి విచ్చేయుచున్నందున సందర్శనార్థమై, విశాఖ మ్యూజియంలో మరమ్మతులు చేపట్టి నేటి నుండి పునః ప్రారంభించడం జరిగిందన్నారు. మరమ్మతులు చేపట్టి ఆధునీకరించిన మారిటైమ్, హెరిటేజ్ మ్యూజియంల పనులను పరిశీలించారు. దేశ,విదేశాల నుండి నిత్యం విహారయాత్రికులు, తీర్థ యాత్రికులు విశాఖ నగరంలో విహరిస్తూ విశాఖ మ్యూజియంను సందర్శిస్తున్నందున, హెరిటేజ్ మ్యూజియం నందు విశాఖ నగరానికి సంబంధించిన మంచి చిత్రాలను వేయించి ప్రదర్శించేలా ఏర్పాటు చేయాలని అదనపు కమిషనర్ కె.ఎస్ విశ్వనాధన్ కు కమిషనర్ సూచించారు. పురాతన విగ్రహాలను మరింత అందంగా ప్రదర్శించేందుకుగాను ప్రత్యేకించి ఫోకస్ లైట్లను ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజును కమిషనర్ ఆదేశించారు. మ్యూజియం ఆవరణలో అందమైన మొక్కలను, నీడనిచ్చే పెద్ద మొక్కలను నాటి సుందరంగా తీర్చిదిద్దాలని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ దామోదర్ కు కమిషనర్ సూచించారు. మ్యూజియంలో చరిత్ర కలిగిన పురాతన వస్తువులు, విలువైన వస్తువులను నిత్యం గమనిస్తూ, పరిశుభ్రపరుస్తూ భద్రతా చర్యలు చేపట్టాలని క్యూరేటర్ రమణ ను ఆదేశించారు.అనంతరం పాండురంగపురం సమీపంలో ఆఫీసర్స్ క్లబ్ పక్కన నిర్మాణంలో ఉన్న జీవీఎంసీ గెస్ట్ హౌస్ ను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజును కమిషనర్ ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఈఈ రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల్లో విద్యార్థులపై అందలేని లక్ష్యాలు ఆపాదించకండి :ఎన్సీపీసీఆర్ సదస్సులో వక్తలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: వార్షిక పరీక్షల్లో అందలేని లక్ష్యాలు నిర్దేశించకుండా ప్రశాంత వదనంతో విద్యార్థులు ముగించేల తర్ఫీదునివ్వాలని వక్తలు పేర్కొన్నారు,జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఎన్సి పిసిఆర్)సారథ్యంలో సోమవారం జ్ఞానాపురం జూబ్లీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సెమినార్ హాలులో ఈ ఏడాది జిల్లాలో అన్ని యాజమాన్యాల సారథ్యంలో వార్షిక పరీక్షలు వ్రాయనున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు,పేరెంట్స్ టీచర్స్ అసోషియేషన్లతో పరీక్ష పే చర్చ 2024 పేరిట నిర్వ హించిన సదస్సులో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ పరీక్షలు వ్రాసే విద్యార్థుల్లో మార్కులే లక్ష్యం కాకుండా ఉండేలా వారిలో ఆందోళనలు,అభద్రతాభావం లేకుండా ముందస్తుగా జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు,సూచనలతో రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు,కళాశాలల్లో సంభందిత నిపుణులతో అవగాహనా కార్యక్రమాలు,సదస్సులు నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు,పరీక్షల ఒత్తిడితో ఏ విద్యార్థి ప్రాణాలు కోల్పోకుండా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అడుగులు వేస్తోందని అన్నారు జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కో ఆర్డినేటర్ కె.చిట్టిబాబు మాట్లాడుతూ విద్యార్థుల ఒత్తిడిని దూరం చేసేందుకు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు వారితో అధిక సమయం వెచ్చించి ఒత్తిడి లేని భరోసా,భద్రతపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వెల్లడిస్తున్నమని అన్నారు,సహచర విద్యార్థులు,పిల్లల ఎదుట పోలికలు లేకుండా సున్నితమైన మనసులను ఇబ్బంది పెట్టవద్దని అన్నారు,అందలేని లక్ష్యాలు నిర్దేశించకుండా జాగ్రత వహించాలని అన్నారు,విద్యార్థుల్లో నిరాశ,నిస్పృహలు నెలకొనకుండా పరీక్షలకు ముందు చిన్న,చిన్న లక్ష్యాలు నిర్దేశించుకుని క్రమేపీ వారిలో ఆనంద పూర్వకంగా పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి ఎల్.చంద్ర కళ మాట్లాడుతూ జాతీయ,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ల ఆదేశాలు,సూచనలతో జిల్లాలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని విడనాడి స్థైర్యం,దైర్యం నింపి ప్రశాంత వదనంతో ముందుకెళ్లేలా తర్ఫీదునిస్తున్నామని అన్నారు,ఇదే స్ఫూర్తితో తమ పరిధిలోని అన్ని పాఠశాలల్లో ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఏ.గౌరీ శంకర్ రావు, డి.సి.పి.యు.పి.ఓ.ఐ.సి ఎం.రమేష్,డైట్ భీమిలి లెక్చరర్ త్రినాథ రావు సారిపల్లి,గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఖలీషా బేగం,వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నార్ను

'హ్యాపీ హెూమ్' డార్మిటరీ ప్రారంభోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: విధుల కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చే పోలీస్ సిబ్బంది వసతి కోసం ఇబ్బంది పడకూడదనే సదుద్దేశంతో విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవిశంకర్ సోమవారం 'హ్యాపీ హెూమ్' డార్మిటరీని ప్రారంభించారు. ఈ డార్మిటరీలో 42 బెడ్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ డా. కె. ఫక్కీరప్ప, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వ్యక్తిగత దూషణలు చేసినప్పుడు.. మీ స్థాయి ఏంటో తెలుసుకోండి

తూర్పు నియోజకవర్గం వైసీపీ మహిళా నాయకులు

ఆరిలోవ, ఫిబ్రవరి 18 మేజర్‌న్యూస్ : ఎదుటివారిపై వ్యక్తిగత దూషణలు చేసినప్పుడు వారి స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ మహిళా విభాగం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం లాసన్స్ బే కాలనీ, విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన నాయకుడు మా ఎంవివీ సత్యనారాయణ అన్నారు. ఏ రోజు ఏ ప్రాంతంలో గాని ఎక్కడైనా గాని ఎంవివి సత్యనారాయణ ఎవరిపైన వ్యక్తిగత దూషణలు చేయలేదని, మాకు యాదవ కులంతోపాటుగా అన్ని కులాలు మాకు సమానమేనని యాదవ కులాన్ని అవమానించలేదని కేవలం వ్యక్తిగతంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ చేసిన వ్యాఖ్యలకు మాత్రమే ఆయన ఖండించే దిశగా వ్యాఖ్యలు చేశారని అన్నారు. ఎదుటి వారిపై వ్యక్తిగత దూషణలు చేసినప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని మహిళలు ఎద్దేవా పలికారు. అదేవిధంగా తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా యాదవ సామజిక వర్గానికి చెందిన మొల్లి అప్పారావుపై ఓవైపు వ్యక్తిగత దూషణలు, చేసి వ్యంగంగా మాట్లాడడం అది సరికాదన్నారు. మొల్లి అప్పారావు పై వ్యక్తిగ త దూషణలు చేస్తే ఇంటికి వచ్చి చెప్పుతో కొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ పీలా జోషిలా,16 వ వార్డు మహిళా ఒమ్మి పోలరత్నం, మాజీ వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ పిల్లా సత్యవతి, సింహాచలం దేవస్థానం బోర్డు మెంబర్ చందకరత్నం, 13వ వార్డు వైసిపి మహిళా అధ్యక్షురాలు కె శిరీషా, వైసీపీ సీనియర్ నాయకురాలు కె సంధ్య, ఇప్పిలి పార్వతి, సకీనా, వెంకటలక్ష్మి శశికళ పాల్గొన్నారు.

పత్రికా విలేఖరిపై దాడిని ఖండించిన పద్మనాభం టీడీపీ నాయకులు, ప్రెస్ క్లబ్ సభ్యులు

పద్మనాభం, ఫిబ్రవరి19, మేజర్‌న్యూస్: రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో రాష్ట్రాడు నియోజకవర్గంలో వైసీపీ ఏర్పాటు చేసిన సిద్ధం సభలో ఫోటోలు తీయడానికి వెళ్లిన ఆంధ్రజ్యోతి పత్రిక ఫోటోగ్రాఫర్ పై వైసీపీ నాయకులు దాడిచేయడం అమానుషమని పద్మనాభ మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ,మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు,మాజీ టీడీపీ అధ్యక్షుడు కె.నగేషకుమార్, టీడీపీ సీనియర్ నాయకులు మజ్జి నందీష్, పద్మనాభం కుంతీమాధవస్వామి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కె.సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. సోమవారం పద్మనాభం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ విలేకరులపై దాడి చేయడం పత్రికా స్వేచ్ఛని హరింపచేయడమేనని వారు వైసీపీపై మండిమడ్డారు. గత నలభై సంవత్సరాల నుండి పత్రికా విలేఖరులపై దాడి చేసిన సంఘటనలు ఎక్కడా లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కిలోమీటర్ల దూరం విలేఖరి శ్రీకృష్ణను ఈడ్చికెళ్లి ఇష్టానుసారంగా కొట్టడం దురదృష్టికరమని వారు మండి పడ్డారు. విలేఖరిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.ఎర్రినాయుడు,గణేష్,సురేష, శ్రీను పాల్గొన్నారు.

విశాఖ శారదాపీఠం పరంపర వారసత్వపు ఆస్తి లాంటిది కాదు

పీఠాధిపతులు స్వరూపానందేంద్ర

- ముగిసిన విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాలు

- రాజశ్యామల యాగం మహా పూర్ణాహుతి

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: వేల సంవత్సరాల చరిత్ర లేకపోయినా రాజశ్యామల అమ్మవారి అనుగ్రహంతో ఉద్భవించిన పీఠం విశాఖ శారదా పీఠమని స్వరూపానందేంద్ర స్వామి పేర్కొన్నారు. పీఠానికి జ్ఞాన పరంపర ఉందని, పరమ గురువులు సచ్చిదానందేంద్ర స్వామివారి సంస్కృత గ్రంథాలను ఆక్స్‌ఫర్డ్ సంస్థ ప్రచారం చేస్తోందని స్పష్టం చేసారు. ఈ కారణంగానే తమ పీఠం వారసత్వపు హక్కుగా వచ్చిన ఆస్తి కన్నా గొప్పదని వివరించారు. విశాఖ శ్రీ శారదాపీఠం వార్షికోత్సవాలు సోమవారంతో ముగిసాయి. ఐదు రోజులపాటు సాగిన రాజశ్యామల యాగం మహా పూర్ణాహుతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పీఠం అనుసరించే రాజశ్యామల అమ్మవారి ఉపాసనా విధానం గురించి వివరించారు. యావత్ భారతావనిలో రాజశ్యామల గురించి శోధిస్తే గూగుల్ సంస్థ సైతం విశాఖ శారదాపీఠాన్ని చూపిస్తుందని తెలిపారు. రాజశ్యామలా అమ్మవారు ఎవరికీ తెలియని నిగూఢమైన ఉపాసన దేవత అని చెప్పారు. పూర్వకాలంలో రాజులు కఠినతరమైన నిష్టతో రాజశ్యామల యాగం చేసి యుద్ధాలకు వెళ్ళేవారని అన్నారు. అటువంటి ఆచార విచారాలు కుదరని కారణంగా రాజశ్యామల ఆరాధనకు అంతా దూరమయ్యారని పేర్కొన్నారు. మరుగున పడిన రాజశ్యామల ఉపాసనా విధానాన్ని తెరమీదకు తీసుకొచ్చింది, కీర్తించింది తమ పీఠమేనని స్పష్టం చేసారు. అమ్మవారి ఉపాసనా బలంతో దివ్యమైన శక్తి కలిగిన హృదయం పొందానని చెప్పారు. రాజశ్యామల ప్రచారానికే తాను జన్మించానని, నా ధ్యాస - శ్వాస అమ్మవారేనని తెలిపారు. దైవిక, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో విశాఖ శారదాపీఠం పేరు గడించిందంటే అమ